

ఉష్ణోగ్రత (అంచనా)

21-4-2025	గరిష్టం	కనిష్టం
గుంటూరు	41	27
తెనాలి	39	26
నరసరావుపేట	40	25
బాపట్ల	37	27
రెంటచింతల	41	26

తమ్ముళ్లలో.. వజ్రోత్సాహం



గుంటూరు కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యేలు మాధవి, నసీర్, ఇన్‌చార్జి మేయర్ సజీలా, కనపర్తి శ్రీనివాసరావు, డేగల ప్రభాకరరావు



పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు



తాడికొండలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్



పొన్నూరు కార్యాలయంలో కేకును కట్ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర



తాడేపల్లిలో కేక్ కట్ చేస్తున్న కొమ్మారెడ్డి కిరణ్, అబద్దయ్య తదితరులు



తెనాలిలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ శ్రేణులు

- అధినేతకు అభిమానుల నీరాజనాలు
- వాడవాడలా చంద్రబాబు జన్మదినోత్సవాలు
- రక్త.. అన్నదానాలు.. రోగులకు పండ్లు పంపిణీ
- కేకులు కట్ చేసి సందడి చేసిన టీడీపీ శ్రేణులు

గుంటూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడి 75వ జన్మదినోత్సవాన్ని జిల్లా అంతటా తెలుగు తమ్ముళ్లు.. అభిమానులు ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. వజ్రోత్సవ వేడుకలను వాడవాడలా టీడీపీ శ్రేణులు, నాయకులు, అభిమానులు ఉత్సాహంగా జరుపుకున్నారు. పల్లెలు.. పట్టణాల్లో అట్టహాసంగా వేడుకలు జరిగాయి. రక్తదాన శిబిరాల్లో యువకులు రక్తదానం చేసి అధినేతపై అభిమానాన్ని చాటుకున్నారు. చంద్రబాబుకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ పార్టీ నేతలు, శ్రేణులు చర్చిలు, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. పలు చోట్లు అన్నదానాలు జరిగాయి. టీడీపీ కార్యాలయాలతో పాటు పట్టణాలు, గ్రామాల్లోని కూడళ్లలో చంద్రబాబు జన్మదినోత్సవ కేకులను ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు కట్ చేశారు. గుంటూరులోని జిల్లా కార్యాలయం, స్థానిక ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్లతో పాటు టీడీపీ నేతల కార్యాలయాల్లో జన్మదినోత్సవాలు జరిగాయి. జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ నేతృత్వంలో ఎమ్మెల్యేలు గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్ సహా పలువురు టీడీపీ నేతలు చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. పశ్చిమ కార్యాలయం సహా ని యోజకవర్గవంతటా ఎమ్మెల్యే గళ్లా మాధవి ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు జరిగాయి. టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి లాడ్జి సెంటర్‌లో ఎమ్మెల్యేలు క్షీరాభిషేకం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయం, గుంటూరు ప్రభుత్వ వైద్యశాల వద్ద అన్నదానం చేశారు. తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేలు నక్కా ఆనంద బాబు, నసీర్, మాధవి, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ద్వారా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గుజ్జనగుండ్ల సెంటర్ నుంచి టీడీపీ జిల్లా కార్యాలయం వరకు దివ్యాంగులు ర్యాలీ నిర్వహించారు. సాయిబాబా రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద 75 కేజీల కేక్ కట్ చేసి సందడి చేశారు. గుజ్జనగుండ్ల సెంటర్లో ఏసీఎఫ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ నిమ్మల శేషయ్య కేక్ కట్‌చేసి స్వీట్లు పంచి పెట్టారు. గుజ్జనగుండ్ల సెంటర్లో చలివేంద్రం ప్రారంభించారు.



గుంటూరులో కేక్ కట్ చేస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కోవెలమూడి నాని, ఇన్‌చార్జి మేయర్ సజీలా, డేగల ప్రభాకర్



పేదలకూ.. కార్పొరేట్ విద్య

- ఆర్టీఈ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థులకు ఉచితం
- ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లు కేటాయింపు
- వచ్చే నెల 15 నుంచి 20 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం
- న్యాయ సమస్యలు తలెత్తకుండా పక్కాగా అమలుకు ప్రణాళిక
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 5000 మందికిపైగా అవకాశం

గుంటూరు(విద్య), ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలోలా కాకుండా పక్కాగా పేదలకు కార్పొరేట్ విద్య అందించేందుకు కూటమి ప్రభుత్వం విద్యా హక్కు చట్టానికి(ఆర్టీఈ) సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసింది. విద్యాహక్కు చట్టం ద్వారా పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 25% సీట్లు కేటాయించేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళిక సిద్ధం చేసింది. దీంతో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలో పరిధిలో ఈ విద్యా సంవత్సరంలో ఒకటో తరగతిలో 5 వేలకు పైగా పేద విద్యార్థులు అడ్మిషన్లు పొందనున్నారు. గత ప్రభుత్వ వైఫల్యంతో విద్యా హక్కు చట్టం ద్వారా సీట్లు వచ్చినా ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశం కల్పించలేని దుస్థితి నెలకొంది. గడిచిన ఐదేళ్లలో ఈ చట్టాన్ని అస్తవ్యస్తంగా అమలు చేయడంతో పేదలు ఆ అవకాశాన్ని పొందలేక పోయారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ప్రైవేట్ యాజమాన్యాలు కోర్టులను ఆశ్రయించి విద్యా హక్కు చట్టం అడ్మిషన్లకు నిరాకరించాయి. ప్రైవేట్ యాజమాన్యాలకు దీటుగా గత ప్రభుత్వం న్యాయపరమైన అంశాల్లో నిర్లక్ష్యం వహించింది. దీంతో విద్య హక్కు చట్టం ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులు ఫీజులు చెల్లించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. కొంత మంది విద్యార్థులు సీట్లు వచ్చినా యాజమాన్యాల వేధింపులు కారణంగా చేరకుండా ఇతర పాఠశాలకు వెళ్లి పోయారు. ఈ నేపథ్యంలో ఈ సారి న్యాయపరమైన సమస్యలు తలెత్త కుండా విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు సమగ్ర శిక్ష ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో దాదాపు 400కు పైగా ప్రైవేట్ విద్యాసంస్థలు ఉండగా 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు విద్యా హక్కు చట్టం ద్వారా కేటాయించాల్సి ఉంది. ఈ చట్టం ప్రకారం అడ్మిషన్లు పొందే విద్యార్థుల ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తుంది.

అర్హులు.. దరఖాస్తు ఇలా..

విద్యాహక్కు చట్టం ద్వారా ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశం పొందడానికి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్, ఓసీలో విభిన్న ప్రతిభావంతులు, అనాథలు, హెచ్ఐవీ బాధిత తల్లి దండ్రుల పిల్లలు ఆర్టీఈ ప్రవేశాలకు అర్హులు. ఆయా వర్గాల విద్యార్థులు తమ సమీపంలోని ఐబీ, సీబీఎస్ఈ, ఐసీఎస్సీ, స్టేట్ సిలబస్‌లో బోధన అందించే ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థుల ఆధార్, ఇతర ప్రాథమిక వివరాలతో https://cse.ap.gov.in వెబ్‌సైట్‌లో మే 15 నుంచి 20వ తేదీలోగా రిజిస్టర్ చేసుకోవాలి. అదేవిధంగా సచివాలయాలు, మండల విద్యా వనరుల కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అర్హులకు లాటరీ ద్వారా సీట్లు కేటాయిస్తారు. ఇతర సమాచారం కోసం 1800 42 58 599 అనే టోల్ ఫ్రీ ద్వారా తెలుసుకోవచ్చని గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక తెలిపారు. మే 21 నుంచి 24వ తేదీలోగా మొదటి విడత అర్హుల జాబితాను విడుదల చేస్తామని తెలిపారు.

ఎప్పుడిస్తారో...



- రేషన్ కార్డులు, పింఛన్ల మంజూరులో జాప్యం
- తహసీల్దారు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
- సంక్రాంతి.. ఉగాది అన్నారు.. దసరాకైనా ఇచ్చేనా
- ప్రజాప్రతినిధులను నిలదీస్తున్న దరఖాస్తు దారులు

అధికారంలోకి రాగానే కొత్తగా రేషన్ కార్డులు ఇస్తాము. అర్హులైన లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు అందజేస్తాము.. అన్నారు. అయితే మరో నెలన్నరకు కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తోంది. అయినా ఇంత వరకు కొత్త రేషన్ కార్డులు, సామాజిక పింఛన్ల ఊసే లేదు. ప్రభుత్వం నుంచి వీటి పై కనీస ప్రకటనలు కూడా ఉండటంలేదు. దీంతో కార్డులు, పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న వారు నిరాశకు గురవుతున్నారు. ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌లో కూడా అత్యధికంగా కార్డులు, పింఛన్ల కోసమే పలువురు దరఖాస్తులు అంద జేస్తున్నారు. ఒకే కుటుం బంలో తల్లి, తండ్రి, కుమారుడు, కోడలు ఉంటే రేషన్ కార్డులు వేరుగా తీసుకు నేందుకు దంపతులు ఆసక్తి చూపు తున్నారు. సంక్రాంతి అన్నారు. ఆ తర్వాత ఉగాది అన్నారు. ఆయా పండుగులు వచ్చాయి.. పోయాయి అయినా కార్డులు, పింఛన్ల జాడలేదు. ఈ పరిస్థితుల్లో దసరాకైనా ఇస్తారా అని ఆశావాహులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో, ప్రజాప్రతినిధుల పర్యటనల్లో దరఖాస్తు దారులు నిలదీస్తుండటంతో ఏమి చేప్పాలో తెలియక ఆయా నేతలు నీళ్లు నములు తున్నారు.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

కొత్త కార్డులు.. పింఛన్ల మంజూరులో జాప్యం జరుగుతోంది. పింఛన్లు, కార్డుల ఊసే ప్రభుత్వం ఎత్తకపోతుండటంతో దరఖాస్తుదారులు తీవ్ర అసం తృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కూటమి ప్రజాప్రతినిధులను, గ్రామ.. వార్డు స్థాయిలో నేతలను నిలదీస్తున్నారు. దీంతో కూటమి నేతలు ప్రజల వద్దకు వెళ్లాలంటే జంకే పరిస్థితులు నెలకొంటున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలైనా కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయకపోవడంతో అర్హులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు ఇస్తామంటూ గతంలో ఎమ్మెల్యేల ప్రకటనలతో తహసీల్దారు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో కార్డులు, పింఛన్ల కోసం వేలాది మంది అధికారులకు దరఖాస్తులు అందజేశారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన దరఖాస్తులను ఎమ్మెల్యేలు అధికారులకు సిఫార్సు చేస్తున్నారు. అయితే రేషన్ కార్డు, పింఛన్ల మంజూరుపై ప్రభుత్వం నుంచి స్పష్టత రావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.

వైసీపీ హయాంలో రాజకీయ కక్షతో తొలగింపులు

వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ సానుభూతి పరులుగా ముద్ర వేసి పింఛన్లు, రేషన్ కార్డులను పెద్దసంఖ్యలో తొలగించారు. వైసీపీ నేతల సిఫార్సులతో అనర్హులకు రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేశారు. దొంగ మెడికల్ ధ్రువపత్రాలు సృష్టించి దివ్యాంగుల కోటాలో వందలాది మంది అనర్హులు పింఛన్లు తీసుకుంటున్నారు. ఆయా పింఛన్లపై కూటమి ప్రభుత్వం చేపట్టిన విచారణ నత్తనడకన సాగుతోంది. అనర్హులను తొలగించి అర్హులైన దివ్యాంగులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరుతున్నా వారి మొర ఆలకించే వారే కరువయ్యారు.

ఇంకా జగన్ ఫొటోలతోనే కార్డులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది సమీపిస్తున్నా ఇంకా మాజీ సీఎం జగన్, వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రాలతోనే రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జగన్ ఫొటోలు ఉన్న కార్డులను మారుస్తామని, వాటి స్థానంలో కొత్త కార్డులు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందే తప్ప అమలును విస్మరించిందన్న విమర్శలున్నాయి.

మూడు జిల్లాల్లో 30,796 కార్డులు రద్దు

కొత్తగా పంపిణీ ఎలా ఉన్నా.. ఇప్పటికే ఉన్న రేషన్ కార్డులను భారీగానే రద్దు చేసినట్లు పౌరసరఫరాల శాఖ లెక్కలు తెలియజేస్తున్నాయి. జూలై 2024న ఉన్న రేషన్ కార్డుల సంఖ్యకు ఈ నెలలో రేషన్ కార్డుల సంఖ్యకు వేలల్లో ఉన్న వ్యత్యాసం కనిపిస్తోంది. జూలైలో పల్నాడు జిల్లాలో 6,45,110 కార్డులు ఉండగా ప్రస్తు తం 6,34,893 కార్డులు ఉన్నాయి. గుంటూరు జిల్లాలో 5,99,511 కార్డులకు 5,88,874 ఉన్నాయి. ఇక బాపట్ల జిల్లాలో 4,86,029 కార్డులకు 4,76,087 మాత్రమే ఉన్నట్లు సంబంధిత పోర్టల్ ద్వారా అర్థమవుతోంది. అంటే పల్నాడు జిల్లాలో 10,217, గుంటూరు జిల్లాలో 10,637, బాపట్ల జిల్లాలో 9,942 కార్డులు తగ్గినట్లు సదరు శాఖ లెక్కలు చెబుతున్నాయి. మూడు జిల్లాల్లో 30,796 కార్డులు తగ్గాయి.



రేషన్ కార్డుతోనే పథకాల లబ్ధి

ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు అర్హత సాధించాలంటే ప్రధానంగా రేషన్ కార్డు ఉండాలి. విద్యా ర్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉప కార వేతనాలకు రేషన్ కార్డు ఆదాయ ధ్రువీకరణపత్రంగా ఉపకరిస్తుంది. ఎన్టీఆర్ వైద్య సేవల కార్డు ఉండాలన్నా, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందాలన్నా రేషన్ కార్డు తప్పని సరి. పింఛన్ మంజూరుకు కూడా రేషన్ కార్డు ఉండాల్సిందే. దీంతో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో వేలాది మంది రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. రేషన్ కార్డు లేని వారు, సాంకేతిక కారణాలతో కార్డు పొందలేని వారు తమకు తాజాగా మంజూరు చేయాలని అధికారులను కోరుతున్నారు.

ఆర్వోబీ బాధితులకు నేడు పరిహారం

- నగరపాలక సంస్థలో రూ.64 లక్షలు పంపిణీ
- హాజరు కానున్న కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్
- శంకర్‌విలాస్ నిర్మాణంలో స్థిరాస్తులు కోల్పోనున్న 48 మంది

గుంటూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక శంకర్‌విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో స్థిరాస్తులు కోల్పోయే ప్రైవేటు భవనాల యజమానులకు సోమవారం నుంచి నష్టపరిహారం పంపిణీ ప్రక్రియ ప్రారంభం కానున్నది. ఇప్పటికే స్వచ్ఛంధంగా 21 మంది తమ భవనాల్లో కొంతభాగాన్ని ఆర్వోబీ నిర్మాణంలో భాగంగా ఇచ్చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో వారికి ప్రభుత్వం నిర్ణయించిన మేరకు నష్టపరిహారాన్ని లెక్కించి రూ.64 లక్షలను తొలి విడతగా అందజేసేందుకు నగరపాలకసంస్థ చెక్కులు సిద్ధం చేసింది. బ్రిడ్జి నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్న కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ భవనాల యజమానులకు స్వయంగా కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో చెక్కులు పంపిణీ చేస్తారని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బ్రిడ్జికి ఇరువైపులా 10,500 చదరపు అడుగుల భూమి అవసరం అవుతుందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటికే 6 వేల చదరపు అడుగుల భూమిని నగరపాలకసంస్థ స్వాధీనం చేసుకున్నది. కాగా మిగతా 4,500 చదరపు అడుగుల భూమిని 134 ప్రైవేటు భవనాల యజమానుల నుంచి తీసుకోవాల్సి ఉంది. వీరిలో 48 మంది కోర్టును ఆశ్రయించగా పరిహారం విషయంలోనే ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల దృష్ట్యా నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియని నగరపాలకసంస్థ ప్రారంభించింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా..

ట్రాఫిక్ రద్దీ, రాబోయే రెండు, మూడు దశాబ్దాలకు వాహనాల రాకపోకలను అంచనా వేసి శంకర్‌విలాస్ ఆర్వోబీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రూ.98 కోట్లను కేంద్ర ప్రభుత్వం సేతుబంధన్ స్కీమ్ కింద విడుదల చేయగా రాష్ట్ర ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా తొలగించే ప్రైవేటు భవనాలకు నష్టపరిహారం, ప్రభుత్వ ఆస్తులకు ప్రహరి నిర్మించి ఇవ్వనుంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఏసీ కళాశాల, ఉమెన్స్ కాలేజీ, జీజీహెచ్, పోలీసు, సెయింట్ జోసఫ్స్ ఆస్పత్రి, రైల్వే, తపాల, బీఎస్ఎన్ఎల్ తదితర సంస్థలకు చెందిన గోడలను తొలగించి బ్రిడ్జికి అవసరమైన స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలానే ప్రహరీల నిర్మాణ పనులను కూడా మొదలు పెట్టారు.



గుంటూరులోని ఓ చర్చిలో జరిగిన ఈస్టర్ ప్రార్థనలకు హాజరైన భక్తులు,సందేశం ఇస్తున్న పాస్టర్

ఆనందోత్సాహాలతో ఈస్టర్

జిల్లా వ్యాప్తంగా ఆనందోత్సాహాల మధ్య క్రైస్తవులు ఆదివారం ఈస్టర్ వేడుకలు జరుపుకున్నారు. శిలువపై మరణం పొంది మూడో నాడు పునరుత్థానుడైన క్రీస్తును కీర్తిస్తూ భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో శనివారం అర్ధ రాత్రి నుంచి వేడుకలు జరుపుకున్నారు.

- గుంటూరు

అక్రమ మట్టి తవ్వకాలపై విజిలెన్స్ దాడులు

3 పొక్లెయినర్లు, 18 ట్రాక్టర్లు స్వాధీనం

గుంటూరు సిటీ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మంచినీటి చెరువుల్లో ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు జరుపుతున్న వారిపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ కన్నెర్ర చేసింది. ఆదివారం పలు ప్రాంతాల్లో ఏక కాలంలో అధికారులు దాడులు నిర్వహించారు. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం ఉన్నవ



ఉన్నవ గ్రామంలో మట్టి తవ్వకాలను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

గ్రామంలోని ఆచార్యుల చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు గుర్తించారు. ఎటువంటి అనుమతి పత్రాలు చూపించకపోవడంతో 3 పొక్లెయినర్లు, 18 ట్రాక్టర్లను స్వాధీనం చేసి, స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సీఐ పి.శివాజీ మాట్లాడుతూ మట్టి అక్రమ తవ్వకాలను ఊరుకోబోమని హెచ్చరించారు. మైనింగ్ శాఖ అనుమతి లేకుండా తవ్వకాలు జరిపితే క్రిమినల్ కేసులు నమోదుకు సిఫార్సు చేస్తామన్నారు. ఈ దాడుల్లో మైనింగ్ జియాలజిస్ట్ అనిల్ బాబు, అగ్రికల్చరల్ ఆఫీసర్ ఆదినారాయణ, మైన్స్ అండ్ జియాలజీ అధికారిణి నాగిని పాల్గొన్నారు.

నీటి తొట్టెలో పడి మూడేళ్ల బాలుడి మృతి

వెల్దుర్తి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): నీటి తొట్టెలో పడి మూడేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన మండలంలోని మిట్టమీదపల్లెలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఆవుల శశిధర్‌రెడ్డి, మౌనిక కొడుకు నిహాస్‌రెడ్డి. శనివారం రాత్రి మౌనిక స్నానానికి వెళ్లగా నిహాస్‌రెడ్డి ఆడుకుంటూ మరుగుదొడ్డి బయట ఉన్న మూడు అడుగుల నీటి తొట్టె వద్దకు వెళ్లాడు. అందులోని బంతిని తీసేందుకు ప్రయత్నించి తొట్టిలో పడిపోయాడు. తల్లి మౌనిక బయటకు వచ్చి చూసేసరికి కొడుకు తొట్టిలో పడి ఉండడాన్ని గమనించింది. హుటాహుటిన వైద్యుని వద్దకు తీసుకెళ్లగా అప్పటికే చిన్నారి మృతిచెందినట్లు నిర్ధారించారు. బాలుడి మృతితో కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి

పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రొయ్యల చెరువు కట్టను చదును చేసే క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని అలకాపురంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల మేరకు.. గ్రామ శివారు సమీపంలో బేతాళం వెంకటకృష్ణంరాజుకు రొయ్యల చెరువులో మధ్యాహ్నం ట్రాక్టర్‌తో డ్రైవర్ అక్కల కనకారెడ్డి కట్టను చదును చేస్తున్నాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ అదుపు తప్పి రొయ్యల చెరువులో పడిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కనకారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న చందోలు ఎస్ఐ ఎంవీ శివకుమార్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కర్లపాలెం మండలం గణపవరం గ్రామ పంచాయతీ పరిధిలోని చినపులుగువారిపాలెం గ్రామానికి చెందిన అక్కల కనకారెడ్డి (50) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. కనకారెడ్డి మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు.

ఉపాధి కూలీలకు ఊరట

● విడుదలైన వేతన బకాయిలు రూ.51.37 కోట్లు ● నేటి నుంచి కార్మికుల ఖాతాలకు సొమ్ము జమ

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి): ఉపాధి కూలీలకు వేతన బకాయిలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. సోమవారం నుంచి రెండు రోజుల్లో కూలీల ఖాతాలకు నగదు జమచేయనుంది. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో రూ. 51.37 కోట్లు వేతన బకాయి ఉంది. జనవరి 15 నుంచి ఇప్పటి వరకు పనులు చేసిన కూలీలకు వేతనాలను చెల్లించలేదు. చేసిన పనికి రెండు రోజుల్లో ప్రతి కూలీకి సొమ్ము వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ చేయాలి. చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది.గతేడాది కూడా రెండు దఫాలుగా నెలల తరబడి వేతనాలు నిలిచిపోయాయి. ఈ ఏడాది కూడా మూడు నెలలకు పైగా వేతనాల చెల్లింపులు జరగలేదు. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం స్పందించి వేతన బకాయిలను విడుదల చేసింది. దీంతో కష్టజీవులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం కల్లా ప్రతి ఒక్కరి ఖాతాలో బకాయిలను జమ చేసేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. పల్నాడు జిల్లాకు రూ.19.86 కోట్లు, గుంటూరు జిల్లాకు రూ.8.69 కోట్లు, బాపట్ల జిల్లాలో రూ.22.82 కోట్లు వేతన బకాయిలు ఉన్నాయి.

రూ.154.46 కోట్లు కోసం కొంత కాలం ఆగాల్సిందే..

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన రహదారులు, మురుగు కాల్వలు, పాఠశాలల ప్రహరీల నిర్మాణ పనులు చేపట్టారు. గోకులం షెడ్లు తదితర పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు పూర్తిగా నిలిచిపోయాయి. కూలీల సొమ్ము చెల్లించిన ప్రభుత్వం మెటీరియల్ బిల్లుల చెల్లింపుల కోసం కొంత కాలం వేసి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వారం రోజుల్లో ఈ బకాయి కూడా విడుదల కానున్నట్లు అధికారులు చెబుతున్నారు. పల్నాడు జిల్లాలో రూ.80.49 కోట్లు, బాపట్ల జిల్లాలో రూ. 58.18 కోట్లు, గుంటూరు జిల్లాలో రూ.15.79 కోట్లు బిల్లులు చెల్లించాలి. కమిటీల పర్యవేక్షణలో చేపట్టిన పనులకు బిల్లుల చెల్లింపులు జాప్యం జరుగుతుండటంతో నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఉపాధి పనుల్లో కార్మికులు

అట్టహాసంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

● కనపర్తి ఆధ్వర్యంలో భారీ బైకు ర్యాలీ



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కనపర్తి శ్రీనివాసరావు

గుంటూరు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడి జన్మదిన వేడుకలు టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లాడ్జి సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. వికాస్ నగర్‌లోని ఆయన కార్యాలయం నుంచి లాడ్జి సెంటర్ వరకు టీడీపీ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన వేదిక మీద కేకును గుంటూరు పశ్చిమ, తూర్పు ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, మొహమ్మద్ నసీర్, పెమ్మసాని రవి శంకర్, డేగల ప్రభాకర్ చేతుల మీదుగా కట్ చేశారు.డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసినందుకు చంద్రబాబు చిత్రపటానికి ఎమ్మెల్యేలు క్షీరాభిషేకం చేశారు. చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని తెలుగు మహిళా అధ్యక్షురాలు దాసరి జ్యోతి గుమ్మడి కాయతో దిష్టి తీశారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, ఎమ్మెల్యేలు నసీర్, మాధవి, పెమ్మసాని చేతుల మీదుగా మహిళల కు చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ ఆత్మగౌరవానికి ఎన్టీఆర్ ప్రతీక అయితే, ఆత్మవిశ్వాసానికి, అభివృద్ధికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అని కొనియాడారు. తెలుగు ప్రజల గుండెల్లో చంద్రబాబు చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఆయన్ను అక్రమంగా అరెస్టు చేసి 55 రోజులు జైల్లో నిర్బంధించినప్పుడు ప్రపం చ వ్యా ప్తంగా వెల్లువెత్తిన నిరసనలు ఆయన సత్తా ఏంటో తెలియజేశాయని గుర్తుచేశారు. నసీర్ మాట్లాడుతూ సామాన్యుడైన తనకు టిక్కెట్ ఇచ్చి గెలిపించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో బడుగు, బలహీన వర్గాల వారికి అన్నీ విధాలా న్యాయం చేసిన వక్తి చంద్రబాబు అని భావోద్వేగమయ్యారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌ని జగన్ అన్ని విధాల భ్రష్టు పట్టించాడని, సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని గాడిన పెట్టి.. చెడిపోయిన వ్యవస్థలను బాగు చేసేందుకు దేవుడు ఆయనకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరారు. సీఎం పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించినందుకు కనపర్తిని ఎమ్మెల్యేలు స త్కరించారు.ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ అధ్యక్షులు డేగల ప్రభా కర్, పిల్లి మాణిక్యరావు, నాయకులు మద్దిరాల మ్యానీ, అడకా శ్రీను, కార్పో రేట ర్లు వేములపల్లి శ్రీరామ ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, య ల్లావుల అ శోక్, నూకవరపు బాలాజీ, స్మితా పద్మజ, భారతి, నాయకులు మదమంచి శ్రీనివాస్, పఠాన్ అస్మతుల్లా, పేరం సంతోష్ రెడ్డి, చంద్రగిరి బాబు, యాకో బు వివిధ డివిజన్ల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా సీఎం పుట్టినరోజు వేడుకలు

పెదకాకాని, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెదకాకాని మండలం నంబూరు గ్రామం ఎస్టీ కాలనీలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం పాల్గొని, మాట్లాడారు. ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ అభివృద్ధి బాటలో పయనించాలన్నారు. విశిష్ట అతిథి వర్సిటీ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థను అద్భుతమైన రీతిలో చక్కదిద్దడంలో సీఎం చంద్రబాబు ప్రణాళికలు సత్ఫలి తాలిస్తున్నన్నారు.స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా ఆయన జీరో పావర్టీ కోసం పీ-4 విధానాన్ని రూపొందించారని వివరించారు. స్కోప్ ఫౌండేషన్ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను అభినందించారు. అనంతరం సీఎం జన్మదిన కేకును కట్ చేశారు. పేదలకు నూతన వస్త్రాలు బహూకరణ, భోజన వితరణ కార్యక్రమాలు జరిగాయి. వర్సిటీ సిబ్బంది కోడూరి కనకరాజు, ఎస్.కోటేశ్వరరావు, బి.రత్తయ్య, వాసు, చారి, శ్రీను, మేక ప్రకాష్‌రావు పాల్గొన్నారు.



వర్సిటీ మెయిన్ గేట్ వద్ద కేక్ కట్‌చేస్తున్న వర్సిటీ సిబ్బంది

రైల్వేస్టేషన్లలో డీసీఎం విస్తృత తనిఖీలు

గుంటూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రైల్వే డీసీఎం కె.కమలాకర్‌బాబు గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని పలు రైల్వే స్టేషన్లలో ఆదివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మాచర్ల, మంగళగిరి, రేపల్లె రైల్వేస్టేషన్లలో పర్యటించి ప్రయాణికులకు లభిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. ప్రయాణికులకు సౌకర్యార్థం స్వచ్ఛంద సంస్థల సహకారంతో చల్లని తాగు నీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయించారు. ఈస్టర్ పండుగ కావడంతో మాచర్ల రైల్వేస్టేషన్‌కు ప్రయాణికులు అధిక సంఖ్యలో వచ్చారు. దీంతో అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం జీఆర్‌పీ అధికారులతో డీసీఎం సమీక్ష నిర్వహించారు. ఆకతాయిలు రైళ్లపై రాళ్లు రువ్వడం వంటి ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. రైళ్లలో దొంగతనాలను నిరోధించాలని, పశువుల యజమానులతో తరచుగా అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి, రైల్వే ట్రాక్‌కు సమీపంలోకి వాటిని తీసుకురాకుండా స్వీయ నియంత్రణ పాటించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌పీలు పి.ప్రభాకర్‌రావు, అక్కేశ్వరరావు, సీఐ షేక్ నఫీజ్ పాల్గొన్నారు.



జీఆర్‌పీ అధికారులతో డీసీఎం కమలాకర్‌బాబు

ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకున్న వ్యక్తికి రిమాండ్

దుర్గి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలకు హాజరయ్యేందుకు వెళ్తున్న మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వాహనాన్ని తన కారు అడ్డంగా పెట్టి అడ్డుకున్న వ్యక్తిని దుర్గి పోలీసులు అరెస్ట్ చేశారు. దుర్గి ఎస్ఐ సుధీర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం మండల కేంద్రమైన దుర్గిలో ఏర్పాటు చేసిన సీఎం జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి బయలు దేరారు. దుర్గి మిర్చి యార్డు దాటగానే మాచర్ల పట్టణానికి చెందిన షేక్ జాకీర్ తన ఇన్నోవా కారుతో వేగంగా వెళ్తూ ఎమ్మెల్యే కారును క్రాస్ చేశాడు. అనంతరం దుర్గి మెయిన్ రోడ్డు వద్ద ఉద్దేశపూర్వకంగా తన కారును అడ్డుగా ఉంచాడు. ఎస్కార్ట్‌గా ఉన్న దుర్గి ఎస్ఐ సుధీర్‌కుమార్ కారును అడ్డు తీయాలని కోరగా జాకీర్ దురుసుగా వ్యవహరించాడు. దీంతో జాకీర్‌ను ఎస్ఐ అరెస్ట్ చేసి, మాచర్ల పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరిచారు. న్యాయాధికారి శ్రీనివాస్ కల్యాణ్ 15 రోజుల రిమాండ్ విధించారు. దీంతో జాకీర్‌ను గురజాల సబ్ జైలుకు తరలించారు.

నియోజకవర్గాల పునర్విభజన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

- భారత్ జోడో అభియాన్ వ్యవస్థాపకుడు యోగేంద్ర యాదవ్



గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో అధికా రంలో వున్న బీజేపీ ప్రభుత్వం తలపెట్టిన లోక్‌సభ నియోజకవర్గాల పున ర్విభజన రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ దేశాన్ని ముక్కలుగా చేసే ప్రమా దంలోకి నెట్టివేస్తుందని స్వరాజ్ ఇండియా భారత్ జోడో అభియాన్ వ్యవస్థాపకుడు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మాజీ సభ్యుడు యోగేంద్ర యాదవ్ అన్నారు.ఆదివారం గుంటూరులో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన-దుష్ఫలితాలు అనే అంశంపై జరిగిన కార్యక్రమానికి యోగేం ద్ర యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కీలక ఉపన్యాసం చేశారు. మన భారతదేశం భిన్న భాషలతో భిన్న మతాలతో భిన్న భౌగోళిక స్వరూపాలతో వెలుగొందుతూ ఐకమత్యంగా ప్రపంచపటంలో ఉన్నతంగా కొనసాగుతుందన్నారు. ఇలాంటి పరిస్థితులలో మన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వారి ఆధిపత్య ధోరణితో అందరి స్వేచ్ఛను అణగదొక్కేలా కుట్ర జరుగు తుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గాల పునర్విభజనపై మౌనం వహిస్తూ రాష్ట్రాలపై బీజేపీ శాశ్వత ఆధిపత్య ధోరణికి మద్దతు పలుకుతూ, దక్షిణాది ప్రాంతాల భవిష్యత్తు హక్కులని కాలరాస్తున్నారని ఘాటుగా విమర్శించారు. భారత దేశంలో ఫెడరల్ వ్యవస్థ సజీవంగా కొనసాగించాలంటే 543 లోక్‌సభ స్థానాలన శాశ్వతంగా యథాస్థితిలో ఉంచాలన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలను ఆయుధాలుగా మార్చుకొని ప్రతిపక్ష పార్టీలను కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్రిస్తుందని విమర్శించారు.ఈ కార్య క్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ జంగా కృష్ణమూర్తి, బీపీ మండల్ సేన రాష్ట్ర నేత డాక్టర్ ఆల వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్యేలు మస్తాన్ వలీ, డొక్కా మాణిక్య వరప్రసాద్, ప్రముఖ న్యాయవాది చందోలు శోభారాణి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఆనందం 'కొలువు'దీరింది

- మెగా డీఎస్సీ విడుదలపై అభ్యర్థుల్లో హర్షాతిరేకం

- ఏళ్లుగా ఎదురు చూస్తూ.. శిక్షణ

- 2018 టీడీపీ ప్రభుత్వంలో.. మళ్లీ ఇప్పుడే..



డీఎస్సీపై నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరైన నిరుద్యోగులు

గుంటూరు (విద్య) ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఏళ్లగా టీచర్ కొలువులకు ఎదురు చూపులు చూస్తూ.. కోచింగ్ తీసుకుంటున్న నిరుద్యోగుల్లో మెగా డీఎస్సీ విడుదల పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమవుతు న్నాయి. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అంటూ ఊ రించింది. చివరకు అభ్యర్థుల ఆశలపై నీళ్లు చల్లింది. అయితే కూటమి ప్ర భుత్వం కొలువుదీరిన వెంటనే సీఎం చంద్రబాబునాయుడు తొలి సంతకం మెగా డీఎస్సీ విడుదలపైనే చేశారు. సాంకేతిక కారణాల వల్ల నోటిఫికేషన్ కొంత జాప్యం అయినా ఎట్టకేలకు మెగా డీఎస్సీ ప్రకటన విడుదలైంది.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో టీచర్ పోస్టులు ఇలా..

గత టీడీపీ ప్రభుత్వం 2018లో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, పరీక్షలు నిర్వహించింది. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 8వేల పోస్టులు భర్తీ చేయడం జరిగింది. తాజా కూటమి ప్రభుత్వమే మెగా డీఎస్సీకి నగారా మోగించింది. ఈ నోటిఫికేషన్ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేయనుంది. ఉమ్మడి గుంటూరు జిల్లా వాటా 1,134 పోస్టులు ఉన్నాయి. ప్రభుత్వ జడ్పీ, మండల పరిషత్, మున్సిపల్ యాజమాన్యాలకు సబ్జెక్టుల వారీగా ఇప్పటికే పోస్టుల వివరాలు వెలువడ్డాయి. ఆయా యాజమాన్యాల ఆధ్వర్యంలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు 42, హిందీ 57, ఇంగ్లిష్ 69, గణితం 35, ఫిజికల్ సైన్స్ 58, బయోలాజికల్ సైన్స్ 86, సోషల్ స్టడీస్ 109, ఫిజికల్ ఎడ్యుకేషన్ 166, ఎస్జీటీ 521 పోస్టులు చొప్పున చేయనున్నారు. గిరిజన సంక్షేమశాఖ పాఠశాలల్లో మరో 16 పోస్టులు భర్తీచేస్తారు.

దార్శనికుడు సీఎం చంద్రబాబు: కేంద్రమంత్రి పెమ్మసాని

గుంటూరు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ప్రజల అవసరాలను అందరికంటే ముందుగా గుర్తించి, అందుకు అనుగుణమైన పథకాలు, విధానాలను రూపొందించే దార్శనికుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం బృందావన్ గార్డెన్స్ సెంటర్‌లో జోన్ -5 ఇన్‌చార్జి ముఖ్యమంత్రి కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కేంద్ర మంత్రితో పాటు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్, ఏపీ ఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, నగర ఇన్ చార్జి మేయర్ షేక్ సజీలా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబు 45 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో అద్యంతం స్ఫూర్తిదాయకమన్నారు. తన విద్యార్థి దశలోనే విశిష్ట నాయకత్వ లక్షణాలు ప్రదర్శించారని కొనియాడారు. కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి అమరావతిని అభివృద్ధి పథంలో చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారన్నారు. ఎమ్మెల్యే నసీర్, ఇన్‌చార్జి మేయర్ సజీలా, డేగల ప్రభాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధి చెందాలన్నా, పేద బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతి సాధించాలన్నా.. ఒక్క చంద్రబాబుకే సాధ్యమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

అభివృద్ధి ప్రదాత చంద్రబాబు : ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర చరిత్రను దేశం నలు మూలల చాటేలా కృషి చేస్తున్న దార్శనికుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. చంద్రబాబు 75వ పుట్టినరోజు సందర్భంగా పట్టణ టీడీపీ కార్యాలయంలో వేడుకలలో ఎమ్మెల్యే కేక్ కట్‌చేశారు. అనంతరం యరపతినేని మాట్లాడుతూ రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి చెందడంలో చంద్రబాబు కృషే కీలకపాత్ర అన్నారు. బిల్‌గేట్స్‌కు, బిల్‌క్లింటన్‌కు అయినా ఆంధ్రప్రదేశ్ అంటే చంద్రబాబు అనే గుర్తుకు వస్తుందన్నారు. వైసీపీ గత ఐదేళ్ల పాలనలో అరాచకం తప్ప అభివృద్ధి లేదన్నారు. మెగా డీఎస్సీతో వేలాదిమందికి నిరుద్యోగ సమస్య తొలగనున్నదన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో, గ్రామీణ ప్రాంతాలలో కూటమి నేతలు కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. సాయివృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో చైర్‌పర్సన్ కొత్త వెంకటసుబ్బారావు, పాండురంగ శ్రీను, తురకా వీరస్వామి, షేక్ బాబావలి, కనిగిరి శ్రీను, కోట హరి, గండికోట వెంకటేశ్వర్లు, బడిగుంచల వెంకటేశ్వర్లు, పణితి రవి, పిల్లి చెన్నారావు, వడ్డవల్లి సాంబశివరావు, కొమ్మినేని రామచంద్రరావు, ఎల్‌వీఆర్, వున్నం సురేష్, ముప్పాళ్ల సాంబయ్య, రామ్మూర్తి, సయ్యద్ అమీర్‌అలి, మందా డేవిడ్, కామిశెట్టి రమేష్, దూదేకుల ఖాశింసైదా, మేకల రాంబాబు, జొన్నలగడ్డ శ్రీను, బొల్లా శ్రీను, నల్లపాటి నెహ్రూ, కార్ సైదా, మేకల సాంబశివరావు, యడ్లపల్లి శివ, నారాయణ, కొక్కెర కొండలు, గుదె విష్ణు పాల్గొన్నారు.



మాచవరంలో చంద్రబాబు పుట్టిన రోజు కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

దుర్గి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన దుర్గిలోని బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 యేళ్ల వయసులో రాష్ట్రాన్ని అభివృద్ధిలో పెట్టిస్తున్న నేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సునీతాశంకర్, మేకల దాసు, లింగా రమేష్, మాగులూరి నారయ్య, లింగా బ్రహ్మయ్య, జానకి రామయ్య, కటకం రామారావు, వెలిదండి శ్రీనివాసరావు, జక్కా కొండలు, రాయపాటి శ్రీను, సైదులు, శెట్టిపల్లి నరసింహారావు, శ్రీరాం కాశిబాబు, వంకమళ్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



దుర్గిలో చంద్రబాబు పుట్టినరోజు కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మరెడ్డి

పాలీ క్లినిక్‌ను సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

గుంటూరు సిటీ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జీ రామకృష్ణ ప్రసాద్ గుంటూరు కొత్తపేటలోని పాలీ క్లినిక్ ను ఆదివారం సాయంత్రం సందర్శించారు. ఈ నెల 14 వ తేదీన నగరంలో ని ఏటుకూరు బైపాస్ లో రోడ్డు ప్రమాదంలో గాయపడిన కోడె ను జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ చొరవతో పాలీ క్లినిక్ లో చేర్చి వైద్య సేవలు అందిస్తున్నారు.ఆ కోడెకు పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి ఓ నరసింహారావు నేతృత్వంలో ప్రముఖ సర్జన్ ఎల్ నాగేశ్వరరావు ప్రత్యేక శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం కోడెను ఆసుపత్రి ఇన్ పేషంట్ వార్డులో ఉంచి వైద్య సేవలు అందిస్తున్నారు. దానిని చూసేందుకు జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ గత మంగళవారం కూడా పాలీ క్లినిక్ కు రావటం జరిగింది. మళ్ళీ ఆదివారం రెండో సారి కూడా అక్కడ కు వచ్చిన ఆయన కోడె ను పరిశీలించి, వివరాలు అడిగీ తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ఆర్ రత్న జ్యోతి ఇతర పశువైద్యులు పాల్గొన్నారు.



పాలీ క్లినిక్‌లో ఉన్న కోడెను ఆప్యాయంగా నిమురుతున్న జస్టిస్ రామకృష్ణ ప్రసాద్

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం ఆదివారం నాటికి 514.80 అడుగులు ఉంది. ఇది 139.96 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 1350, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 1350 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129, 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యం

● జిల్లా వ్యాప్తంగా లాడ్జీల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



హోటల్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న సీఐ గంగా వెంకటేశ్వర్లు

గుంటూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు లాడ్జిలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలోని లాడ్జీలు, హోటళ్లు, డార్మెటరీలను పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి, అక్కడ పరిస్థితులను పరిశీలించారు. లాడ్జీల్లోని కార్యకలాపాలపై నిఘా ఉంచినట్లు అధికారులు తెలిపారు. అలాగే అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణ, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం అరికట్టడం, రికార్డుల నిర్వహణ, సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించారు. లాడ్జీల్లోని ప్రతీ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, రాత్రి వేళల్లో లాడ్జిలులో బస చేసిన వ్యక్తుల వివరాలను పరిశీలించి, కొత్త వ్యక్తులు, అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ, వారి వేలిముద్రలను ఫింగర్ ప్రింట్ పరికరాల ద్వారా పరిశీలిస్తూ వారి వివ రాలపై ఆరా తీశారు. డార్మిటరీస్, హోటల్, లాడ్జిల్లో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిచ్చినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని లాడ్జీల యజమానులను పోలీసులు హెచ్చరించారు.

మహిళా పోలీసుస్టేషన్ ఎస్ఐగా తరంగిణి



ఎస్ఐ తరంగిణి

గుంటూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): సాధారణ బదిలీల్లో భాగంగా ఆదివారం గుంటూరు మహిళా పోలీసుస్టేషన్ ఎస్ఐగా కే.తరంగిణి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆమె నగరంలోని అరండల్‌పేట, నల్లపాడు, కొత్తపేట పోలీసుస్టేషన్‌లలో పనిచేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళా పోలీసుస్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితురాలికి న్యాయం జరిగే విధంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మహిళలపై జరిగే నేరాలపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని, ఈ నేపథ్యంలో మహిళలపై వేధింపులు గాని, దాడులకు గానీ పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మహిళలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చన్నారు.

ఉచిత వైద్య శిబిరంలో 830 మందికి పరీక్షలు



జ్యోతి ప్రజ్వలనతో శిబిరం ప్రారంభిస్తున్న ఐజీ త్రిపాఠి

గుంటూరు మెడికల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): పయనీర్, ఫీనిక్స్ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు చుక్కపల్లి శంకరరావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం రాజాగారితోటలోని టీటీడీ కల్యాణ మండపంలో ఉచిత కంటి, చెవి వైద్యశిబిరం నిర్వహించారు. గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి ముఖ్యఅతిథిగా హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. శంకర రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైద్యశిబిరంలో పెద కాకాని శంకర కంటి ఆస్పత్రికి చెందిన వైద్య బృందం 650 మందికి కంటి పరీక్షలు జరిపారు. 90 మందికి కంటి శుక్లాల ఆపరేషన్‌లను శంకర కంటి ఆస్పత్రిలో ఆపరేషన్లు చేస్తారు. ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్ యార్లగడ్డ సుబ్బా రాయుడు ఈ శిబిరంలో 180 మంది రోగులకు చెవి పరీక్షలు జరిపి, 30 మం దికి శస్త్రచికిత్సలు అవసరమని నిర్ధారించారు. కార్యక్రమంలో చుక్కపల్లి రమేష్, చుక్కపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్, శంకరన్ సమావేశ మందిరం లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్, మున్సిపల్ స్థాయిలో జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సైన్స్ ఫలాలు సామాన్యులకు అందాలి

● మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

గుంటూరు (విద్య) ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): వైజ్ఞానిక ఫలాలు కార్పొరేట్ సంస్థలతో పాటు సామాన్యులకు అందాలని అప్పుడే నిజమైన న్యాయం జరు గుతుందని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. ఆదివారం యూటీఎఫ్ హాల్లో జరిగిన జనవిజ్ఞాన వేదిక కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేలా జన విజ్ఞానవేదిక విషయా లని సైన్స్‌పై ప్రజల్లో నమ్మకం కలిగించాలని సూచించారు. మూఢ విశ్వాసా ల నుంచి ప్రజల్ని చైతన్యవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి రాజేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షుడు వేణు గోపాలరావు, జిల్లా నాయకులు టీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పార్కిన్‌సన్స్ డిసీజ్‌పై అవగాహన అవసరం

గుంటూరు మెడికల్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): వృద్ధాప్యంలో శాపంగా పరిణమించే పార్కిన్‌సన్స్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెరగాలని న్యూరాలజిస్ట్ డాక్టర్ గంటా శ్రీనివాస్ తెలిపారు. వరల్డ్ పార్కిన్‌సన్స్ డిసీజ్ డేను పురస్కరించుకొని ఆదివారం కొరిటెపాడులోని వాకింగ్ ట్రాక్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో ఈ వ్యాధిని అరుదుగా చూసేవారిమని, ప్రస్తుతం జనాభా సగటు ఆయుఃప్రమాణం పెరగడంతో వ్యాధిగ్రస్తుల సంఖ్య కూడా పెరుగుతోందని శ్రీనివాస్ తెలిపారు. అరవై ఏళ్ల పైబడ్డ వారిలో శరీరంలో ఒక భాగంలో కాలు, చేయి వణుకుడు, మలబద్దకం వంటి లక్షణాలతో వ్యాధి బయటపడుతుందన్నారు. నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి చికిత్సలు పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సిప్లా కంపెనీ ప్రతినిధులు సయ్యద్ ఇర్ఫాన్, షేక్ జానీ, శ్రీరామ్ వినయ్ పాల్గొన్నారు.

ఘనంగా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం

గుంటూరు (విద్య) ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక చలమయ్య కళాశాలలో నోబుల్ టీచర్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ హైమారావు మాట్లాడుతూ టీడీపీకి అనుబంధంగా ఉన్న నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అతి తక్కువ కాలంలో రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఆదరాభిమా నాలు చూరగొని ముందుకు దూసుకెళ్తోందని అన్నారు. కార్యక్రమంలో అసో సియేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ఖలీల్, గుంటూరు అధ్యక్షుడు పీ సాయి విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి పి.లలితబాబు, గౌరవ అధ్యక్షుడు వేణు గోపాల్, ఆర్థిక కార్యదర్శి వీర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సొంత వైద్యం ప్రమాదకరం : వీరయ్య

గుంటూరు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): పెన్షనర్లు సొంత వైద్యం చేసుకోవడం ఆరోగ్యానికి ప్రమాదకరమని పెన్షన్‌దారుల చర్చావేదిక అధ్యక్షుడు ఈదర వీరయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సొంత వైద్యం ఆరోగ్యానికి చేటుచేస్తుందని, 52 శాతం పైగా భారతీయులు వైద్యుల ప్రమేయం లేకుండా తమంతట తామే మందులు వేసుకుంటున్నారని ప్రపంచ ఆరోగ్య సర్వేలో తేలిందన్నారు. సొంత వైద్యం ద్వారా తరచూ ఆరోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటున్నారని, అనవసరంగా యాంటి బయోటిక్స్‌ని వాడుతున్నారని ఆ నివేదిక వెల్లడించిందని తెలిపారు. ఇది చాలా ప్రమాదకరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారన్నారు. తామే ఆరోగ్య నిపుణులమనుకుంటూ, ఇతరులకు వైద్య సలహాలు ఇస్తూ ఏకంగా మందులే సిఫార్సు చేస్తుంటారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తతంగం అంతా చూడటానికి బాగానే ఉన్నా.. ఆరోగ్యంపై మాత్రం తప్పకుండా ప్రభావం చూపుతుందన్నారు. తమతోపాటు ఇతరులకు నష్టం చేసినవారవుతారన్నారు. అనవసరంగా యాంటి బయోటిక్స్ వాడటం మానవుడి శరీరానికి చాలా ప్రమాదకరమని అన్నారు. ఇలా జరిగితే మామూలు జ్వరం వచ్చినా తగ్గదన్నారు. యాంటి బయోటిక్‌ను శరీరానికి అలవాటు చేస్తే డోసును క్రమేపి పెంచుకుంటూ పోవాల్సి వస్తుందని, ఇది మానవుని శరీరానికి చాలా హానికరమని హెచ్చరించారు.



తూర్పు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే నసీర్



పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యేలు మాధవి, శ్రావణ్‌కుమార్, రామాంజనేయులు

అట్టహాసంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

గుంటూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడి జన్మదిన వేడుకలు గుంటూరులో అట్టహాసంగా జరిగాయి. టీడీపీ జిల్లా కార్యాలయం, స్థానిక ఎమ్మెల్యేలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు పలువురు టీడీపీ నేతల కార్యాలయాల్లో నేతలు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. గుంటూరులో బైక్ ర్యాలీలు చేశారు. దివ్యాంగులు కూడా నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అధినేత ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేసి, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

టీడీపీ జిల్లా కార్యాలయంలో..

అరండల్‌పేటలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ నేతృత్వంలో గుంటూరు పశ్చిమ, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్ సహా పలువురు టీడీపీ నేతలు చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేలు కేక్ కట్ చేసి తమ్ముళ్లకు తినిపించారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సుకై నిరంతరం తపించే నిత్య కృషీవలుడు చంద్రబాబు అని కొనియాడారు. కార్యక్రమంలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, దాసరి రాజా మాస్టారు, సుఖవాసి శ్రీనివాస్, సింహాద్రి కనకాచారి, షేక్ మీరావలి, కంచర్ల శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ కార్యాలయంలో..

గుంటూరు పశ్చిమ కార్యాలయం సహా నియోజకవర్గమంతటా ఎమ్మెల్యే గళ్లా మాధవి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. అన్ని డివిజన్లలో కేకు కటింగ్‌లు, సేవా కార్యక్రమాలు భారీ స్థాయిలో నిర్వహించారు. పశ్చిమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ కేకును ఎమ్మెల్యే గళ్లా మాధవి పార్టీ నేతలతో కలిసి కట్ చేశారు. తొలుత టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం లాడ్జి సెంటర్‌లో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరయ్యారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాల వద్ద చంద్రగిరిబాబు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అరండల్‌పేటలో కసుకుర్తి హనుమంతురావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే మాధవి, జోన్- 5 ఇన్‌చార్జీ కోవెలమూడి రవీంద్ర(నాని)లు కేక్ కటింగ్ నిర్వహించారు.

ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో..

గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి టీడీపీ శ్రేణులు రక్తదానం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చంద్రబాబు నాయుడు రానున్న తరాలకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మేయర్ సజీల, గుంటూరు ఈస్ట్ అబ్జర్వర్ గంజాం రాఘవేంద్ర, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టాబత్తిన చిట్టిబాబు, మద్దిరాల మ్యాని, కార్పొరే టర్లు ఎల్లావుల అశోక్, కొనకళ్ళ సత్యం, పఠాన్ జమీర్, గాలి సతీష్, బత్తిన శంకర్, వంగర ఏడుకొండలు, వాణి, పద్మావతి, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు. గుంటూరు పట్టణ ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్, గుంటూరు అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నాజ్ సెంటర్‌లోని ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ హాల్లో ఎమ్మెల్యే నసీర్ చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు కొనకళ్ళ సత్యం, తల్లం శేఖర్, కోటా శేషగిరి, శేష ప్రభాకర్ తదితరులున్నారు.

డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో..



డేగలకు కేక్ తినిపిస్తున్న తెలుగు తమ్ముళ్లు

అనితర సాధ్యుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ అన్నారు. టీడీపీ నగర కార్యాలయంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు డేగల తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడినా, తన అపార అనుభవంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న చంద్రబాబు నాయుడికి ఆ భగవంతుడి ఆశీర్వాదాలు, ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో కొత్తూరి వెంకట్, యర్రగోపు నాగేశ్వరరావు, తాడివాక సుబ్బా రావు, సోపాటి రత్నం, ఎద్దల రమేష్, నిశంకరరావు అమర్నాథ్, షేక్ ఫిరోజ్, కొండెపు శేఖర్, బండ్లమూడి మధు, బీరం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మన్నవ మోహన్ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో..



మన్నవ మోహన్‌కృష్ణ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న చిత్రం

ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంఎంకే యూత్ ఆధ్వర్యంలో వేలాది బైక్‌లతో నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చంద్రబాబు పటానికి క్షీరాభిషేకం చేసి, కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అహల్య ఆస్పత్రిలో...



చంద్రబాబు పుట్టినరోజు వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, రాజకుమారి

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రాబోయే తరాల భవిష్యత్తు గురించి ఆలోచించే దార్శినికుడు.. చంద్రబాబునాయుడని డాక్టర్ శనక్కాయల రాజకుమారి అన్నారు. స్థానిక అహల్యా ఆస్పత్రిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఆవరణలో ఆదివారం జన్మించిన శిశువుతో కలిసి డాక్టర్ శనక్కాయల రాజకుమారి కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచదేశాలు మెచ్చిన ఆదర్శ రాజకీయవేత్త విజనరీ నాయకుడు చంద్రబాబు బాబు అని కొనియాడారు. రాజకీయ, వ్యక్తిగత జీవితాల్లో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, డాక్టర్ శిరీష, కరీమా, సిరి ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నిమ్మల శేషయ్య ఆధ్వర్యంలో..



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నిమ్మల శేషయ్య

గుజ్జనగుండ్ల సెంటర్లో ఏసీఎఫ్ ఆర్గనేజేషన్ ఆధ్వర్యంలో జరిగిన సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలకు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత డాక్టర్ నిమ్మల శేషయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. గుజ్జన గుండ్ల సెంటర్లో చలి వేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా శేషయ్య మాట్లాడుతూ చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

గోనుగుంట్ల ఆధ్వర్యంలో.. దివ్యాంగుల బైక్ ర్యాలీ

గుంటూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గుజ్జనగుండ్ల సెంటర్ నుంచి తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం వరకూ దివ్యాంగులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. సాయిబాబా రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద 75 కేజీల భారీ కేక్ కట్ చేసి సందడి చేశారు. అనంతరం జిల్లా కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో నేతలు పోనుపాటి శ్రీనివాసరావు, ఘట్టమనేని గణేశ్; ఎలయ్య, శివ, రామకృష్ణ, బాలాజి, పార్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌యూఎస్ ఆధ్వర్యంలో ..

గుంటూరు(విద్య), ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్మల్‌హృదయ్ వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. వేడుకల్లో ఎన్నారై విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిటి తిలక్‌బాబు, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చాంద్‌బాష, నాగేశ్వరరావు తదితరులు కేక్‌కట్‌చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిఎన్‌యుఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మొక్క పాటి రాంబాబు, రాష్ట్ర మహిళా కార్యదర్శి చుండి పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

తాడిశెట్టి మురళీమోహన్ కార్యాలయంలో...

గుంటూరు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్రం కోసం అలుపెరగ కుండా అనునిత్యం తపి స్తోన్న నిత్య కృషీవలుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాడిశెట్టి మురళీమోహన్ ప్రశంసించారు. పట్టాభిపురంలోని తన కార్యాలయంలో ఆదివారం సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మల్లిబోయిన శ్రీవల్లి, అన్నంరాజు సాయిరామ్, కొండెబోయిన శ్రీనివాస్ తదితరులున్నారు.

గోరంట్లలో...

గుంటూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): గోరంట్లలోని లక్ష్మీనగర్ 3వ లైన్‌లో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకుడు వీ.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వీ యుగంధర్, జే.సైదులు యాదవ్, జే.శ్రీను, వీ. నాగమణి, వీ.శ్రీవిద్య తదితర అభిమానులు పాల్గొన్నారు.

33వ డివిజన్‌లో బైరికళ్యాణ్ ఆధ్వర్యంలో..

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): స్థానిక 33వ డివిజన్‌లో బైరికళ్యాణ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడక శ్రీనివాస్ యాదవ్ హాజరై కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వెంకటేష్, చింతకాయల శివ, చిలకల శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అరండల్‌పేట సీఐగా ఆరోగ్య రాజు

గుంటూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): అరండల్‌పేట సీఐగా ఆరోగ్యరాజును నియమించినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన ఐజీ కార్యాలయంలో ఉన్నారు. ఇక్కడ సీఐగా ఉన్న వీరాస్వామి ఇటీవల మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యవహారంలో సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ నేపథ్యంలో అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌కు ఆరోగ్య రాజును అటాచ్ చేసినట్లు తెలుస్తోంది.

పోలీసుల అదుపులో నిందితుడి తండ్రి

గుజ్జనగుండ్లకు చెందిన ఆకుల శ్రీనివాసరావు అనే వ్యక్తిని నరసరావుపేట టూ టౌన్ పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. నరసరావుపేటలో జరిగిన ఓ హత్య కేసులో ఆయన కొడుకు కిశోర్ ప్రమేయంపై ఆరోపణలున్నాయి. కిశోర్ పరారీలో ఉండటంతో పోలీసులు అతని తండ్రిని అదుపులోకి తీసుకున్నారు. అయితే, శ్రీనివాసరావును కిడ్నాప్ చేశారంటూ కుటుంబ సభ్యులు పట్టాభిపురం పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు విచారించగా.. నరసరావుపేట టూ టౌన్ పోలీసులు శ్రీనివాసరావును తీసుకెళ్లినట్లు తెలిసింది. కిశోర్‌పై నరసరావుపేటలో పలు చోరీ కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఇన్నర్ రింగ్‌రోడ్డులో చైన్ స్నాచింగ్

స్థానిక నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్డులో ఆదివారం ఉదయం చైన్ స్నాచింగ్ జరిగింది. బాలాజీ నగర్‌కు చెందిన తన్నీరు గౌతమి అనే మహిళ తమ బంధువులను ఆర్టీసీ బస్టాండ్ వద్ద దించి ద్విచక్రవాహనంపై తిరిగి వస్తోంది. ఎదురుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు ఆమె మెడలోని గొలుసు లాక్కెళ్లేందుకు యత్నించారు. ఆమె ప్రతిఘటించడంతో చైను తెగి.. సగం 20 గ్రాముల స్నాచర్లు ఎత్తుకెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

కొరిటెపాడు రామాలయంలో విద్యుత్ షాక్ తో ఓ వ్యక్తి మృతి చెందాడు. తాడికొండకు చెందిన మృతుడు ఎన్నో ఏళ్లుగా రామాలయంలోనే ఉంటున్నాడు. ఆదివారం ఉదయం ఆలయాన్ని కడుగుతుండగా విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు తాడికొండకు తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని వెనక్కు తీసుకొచ్చి పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించినట్లు తెలిసింది.

ఆనందోత్సాహాలతో ఈస్టర్ వేడుకలు

● జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ప్రార్థనలు

గుంటూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఆనందోత్సాహాల మధ్య క్రైస్తవులు ఈస్టర్ వేడుకలు జరుపుకున్నారు. శిలువపై మరణం పొంది మూడో నాడు సమాధి నుంచి తిరిగి లేచిన క్రీస్తు సర్వమానవాళికి దైవంగా నిలిచారని గురువులు, పాస్టర్లు తమ ఈస్టర్ సందేశంలో కొనియాడారు. ఏసు క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించడం ద్వారా లోకంలో శాంతిని నెలకొల్పటమే కాకుండా మోక్ష మార్గాన్ని చేరుకోవాలన్నారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా అన్ని చర్చిలలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు జరిగాయి.



కొత్తపేటలోని ట్రినిటి పారిస్ చర్చిలో జరిగిన ఈస్టర్ ప్రార్థనలకు హాజరైన భక్తులు

నగరంలోని రింగ్ రోడ్డులో గల నిత్య సహాయ మాత ఆలయంలో విచారణ గురువు లూయిస్, స్తంబాలగరువులోని బాలయేసు దేవాలయంలో విచారణ గురువు పుట్టి సుందరరాజు, గురువులు బాల, జోసఫ్ , ఏసీ కళాశాల ఎదురుగా ఉన్న పునీత ఆగ్నేసమ్మ ఆలయంలో విచారణ గురువు నాగోతు చిన్నయ్య, నగరంపాలెంలోని అంతోని వారి ఆలయంలో విచారణ గురువు జ్యోతిరాజు , బొంగరాల బీడులోని లూర్దుమాత ఆలయంలో విచారణ గురువులు అబ్రహ్మాం, అదేవిధంగా గోరంట్లలోని ఆరోగ్య మాత ఆలయంలో విచారణ గురువు ఫాదర్ నరిశెట్టి బాలశౌరయ్య, ఫాదర్ నరిశెట్టి అల్ఫోన్స్ ఆధ్వర్యంలో, అమరావతి రోడ్డులోని వెళంగినిరోడ్డులో గల వెళంగిణి మాత ఆలయంలో విచారణ గురువు ఫాదర్ ఇన్నారెడ్డి, పాగుంటూరులోని చర్చిలో ఫాదర్ చిన్నారావుల ఆధ్వర్యంలో ప్రత్యేక దివ్య బలిపూజ చేసి భక్తులను ఆశీర్వదించారు.

నగరంలోని ఏఈఎల్‌సీ చర్చిలలో ఆదివారం అర్ధరాత్రి ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా కొత్తపేట కుగ్లర్ ఆసుపత్రి ఆవరణలోని ట్రినిటి ప్యారిస్‌లో దేవకృపాకర్ ఈస్టర్ సందేశమిచ్చారు. ఆయా ప్రార్థనల్లో జె దైవాశీర్వాదం, రమేష్, బత్తుల లెనిన్, బీ గ్రేస్ సుదర్శనం భీమరాజు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. లాడ్జి సెంటర్‌లోని నార్త్ ప్యారిస్ చర్చిలో ఎస్‌జె బాబూరావు, జేమ్స్ సుధీర్, ఎం శ్యామ్యూల్‌జాన్, సిహెచ్ పురుషోత్తం చౌదరి, కిరణ్‌కుమార్, మధుబాబు, కె షాలేమ్ ప్రార్థనలు నిర్వహించారు. హిందూ కళాశాల వెనుక ఉన్న వెస్ట్ ప్యారిస్ చర్చిలో పాస్టర్లు సతీష్, మాణిక్యారావు, యువరాజ్, సెంట్రల్ గుంటూరు సెనెడ్ బిషప్ రెవరెండ్ టి శాంతారావు తదితరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాత బస్టాండ్ వద్ద ఉన్న ఈస్ట్ ప్యారిస్ చర్చిలో పాస్టర్లు డి చక్రధర్, ఆదాం, బి.విక్టర్, ప్రేమ్‌సాగర్ అర్ధరాత్రి ప్రార్థనలు చేశారు. ఏటి అగ్రహారంలోని సౌత్ ప్యారిస్ చర్చిలో జి.సురేష్‌బాబు సందేశం ఇచ్చి ప్రార్థనలు నిర్వహించారు. మాన్యం చర్చిలో పాస్టర్ భాస్కర్‌రావు ప్రార్థనల్లో పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ చట్టంతో పేద ముస్లింలకు ఉపయోగకరం

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ బోర్డు సవర ణ చట్టం ద్వారా వాటిలో ఉన్న స్థలాలను పేద ముస్లింలకు ఉపయో గిస్తే వారు అభివృద్ధి చెందుతారని జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అన్నారు. స్థానిక లాలుపురం, బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం వక్ఫ్‌బోర్డు సవరణ చట్టంపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు ముస్లిం సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు కార్యక్రమ కన్వీనర్ చరక కుమార్ గౌడ్, కో కన్వీనర్లు అబ్దుల్ ఖుద్దూస్, షేక్ రఫీ, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నరేంద్రషా, వైవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు అట్రాసిటీ చట్టాన్ని వర్తింపజేయాలి

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణులపై పెరుగుతున్న దాడుల నేపథ్యంలో వారికి అట్రాసిటీ చట్టాన్ని వర్తింపచేయాలని బ్రాహ్మణ హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు బాల చంద్ర ప్రభాకర్ సాయిశర్మ అన్నారు. బ్రాడీపేటలోని ఓ హోటల్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూజారులు, పండితులపై భౌతిక దాడులు సరైనవి కాదన్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆలయ ట్రస్ట్ బోర్డులో బ్రాహ్మణులకు అవకాశం కల్పించాల న్నారు. సమావేశంలో ఆదిలక్ష్మి, విజయలక్ష్మి, సుధారాణీ, ఉషా, ప్రసాదు పాల్గొన్నారు.

అందమైన సమాజమే నందమూరి ఆశయం

● డాక్టర్ తూమాటి సంజీవరావు

గుంటూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): అందమైన సమాజమే పూర్వ ముఖ్యమంత్రి నందమూరి ఆశయం అని ప్రముఖ భాషా సేవకుడు డాక్టర్ తూమాటి సంజీవరావు (చెన్నయ్) తెలిపారు. బ్రాడీపేట సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో ఆదివారం జరిగిన 'అమరావతి సాహితీ మిత్రులు' సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తొలుత ప్రముఖ సాహితీవేత్త అబ్దుల్ రజా హుస్సేన్ రచించిన 'ఆమె' కవితల సంపుటిని ఆవిష్కరించారు. కవితల సంపుటిని భూసురపల్లి వెంకటేశ్వర్లు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో భాషా సేవకులు సంజీవరావును, కవి అబ్దుల్ రజా హుస్సేన్‌ను సంస్థ పక్షాన డాక్టర్ రావి రంగారావు, శరకణం కనకదుర్గ, భాగ్యలక్ష్మి మొద లైన వారు సత్కరించారు. పింగళి భాగ్యలక్ష్మి నిర్వహించిన కవి సమ్మేళనంలో పూసపాటి కృష్ణ సూర్యకుమార్, చల్లా సత్యవతి, కనగాల జయకుమార్, కారంచేటి విజయ కుమార్, భీమేశ్వరప్రసాద్, ఈపూరి వెంకటరెడ్డి, గోలి మధు తదితరులున్నారు.

అలరించిన లఘు నాటికలు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళా వేదికగా ఆదివారం గుంటూరు హ్యూమర్ క్లబ్ వారి 12వ వార్షిక వేడు కలు ఘనంగా జరిగాయి. తొలుత ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, సంస్థ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభా కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు మధువని అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా థియేటర్ ట్రైనర్, ప్రాక్టీషనర్, డైరెక్టర్ సీహెచ్. అమృతవర్షిణి, వ్యవస్థాపక కార్యదర్శి షేక్ లాల్ వజీర్, కార్యదర్శి అత్తలూరి నాగజ్యోతి తదితరులు పాల్గొని ప్రసంగించారు. తదుపరి జరిగిన లఘునాటికలు ఓర్నీ, పోవోయి అనుకోని అతిథి నాటికలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

బ్యాంకింగ్ రంగాన్ని పరిరక్షించుకుందాం

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులకు మెరుగైన సౌకర్యాలతో పాటు, బ్యాంకింగ్ రంగాన్ని పరిరక్షించుకునేందుకు తక్షణ కర్తవ్యానికి పునరంకితం కావాలని కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ వెలుగూరి రాధాకృష్ణమూర్తి అన్నారు. ఆల్ ఇండియా బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ 80వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆదివారం బ్రాడీపేటలోని ఎన్టీఆర్ సహకార భవన్ వద్ద ఏఐబీఈఏ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, శివకృష్ణ సుబ్బారావు, లక్ష్మీనారాయణ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నా రు.

రజక మహిళలపై దాడులను అరికట్టాలి

గుంటూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): అపార్ట్‌మెంట్‌లలో పని చేస్తున్న రజక మహిళలపై దాడులను అరికట్టాలని నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు డిమాండ్ చేశారు. అరండల్‌పేటలోని మినీ అంబేడ్కర్ మీటింగ్ హాల్‌లో ప్రజా సంఘాలతో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రజక చైతన్య వేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మానేపల్లి దుర్గారావు అధ్యక్షత వహించారు. ఇటీవల విజయపురి ఆరోలైన్స్‌లో సాయి కృష్ణ అపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న రజక మహిళ సీతమ్మపై ఎదురుగా పిండిమర నిర్వహించే వాసు కర్రలతో విచక్షణ రహితంగా కొట్టారని గుర్తుచేశారు. నిందితుడిని చట్టపరమైన కఠిన శిక్ష విధించాలని బాధిత మహిళకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రజక జనసేవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జూపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రజకుల రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. బహుజన మహాసభ సెంట్రల్ కమిటీ కార్యదర్శి జీఆర్ భగత్‌సింగ్, కార్యదర్శి జీఆర్ భగత్ సింగ్, పలు సంఘాల నాయకులు నల్లపు నీలాంబరం, షేక్ ఖాజావలి, వట్టికూటిసాంబయ్య, కామేశ్వరరావు, ఓగీరాల భాస్కరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పిల్లలకు ఇవి నేర్పించాలి..!

పిల్లలు బడిలో చదువుతున్నప్పుడే... తల్లిదండ్రులు వాళ్లకి చిన్న చిన్న ఇంటిపనులు చేయడం నేర్పించాలి. దీనివల్ల పిల్లలకు బాధ్యత, సహాయం చేయడం, ఆత్మవిశ్వాసం, విచక్షణా జ్ఞానం, సంఘటిత శక్తి విలువ అవగతమవుతాయి. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు దాన్ని పరిష్కరించుకునే సామర్థ్యం అలవడుతుంది. పిల్లలకు చిన్నతనంలోనే నేర్పించాల్సిన పనులు ఇవే...

- కూరగాయలు కడగడం-కోయడం, మసాలా దినుసుల వివరాలు- వాటి వినియోగం, వంటగది గట్టు తుడవడం, భోజనం వడ్డించడం, పాత్రలు కడగడం లాంటి పనులను పిల్లలకు చెప్పి చేయించాలి.
- నిద్ర లేవగానే దుప్పట్లు మడతపెట్టడం, పరుపు సర్దడం, ఉతికిన బట్టలు ఆరవేయడం-మడతపెట్టడం, బీరువాలో బట్టలు సర్దడం నేర్పించాలి.
- లైట్లు, ఫ్యాన్లు, టీవీ, సోఫా, అద్దం, ఇంట్లోని అలంకరణ వస్తువులను దుమ్ము లేకుండా తుడవడం నేర్పించాలి.
- ఇల్లు ఊడవడం, వ్యాక్యూమ్ క్లీనర్‌ను ఉపయోగించడం, చెత్తను పారిశుద్ధ్య కార్మికులకు అందివ్వడం లాంటివి నేర్పించాలి.
- న్యూస్ పేపర్లు, పుస్తకాలను అరల్లో సర్దడం చూపించాలి.
- ఇంటికి కావాల్సిన కిరాణా సరుకుల లిస్ట్ రాయడం, బజారు నుంచి కూరగాయలు తీసుకురావడం లాంటివి నేర్పించాలి. ధరలు-నాణ్యతలపై అవగాహన కల్పించాలి
- ఇంటికి వచ్చిన అతిథులను పలకరించడం, ఆదరించడం, గౌరవించడం నేర్పించాలి.
- టూత్‌బ్రష్‌లు, టూత్‌పేస్టు, షాంపూ, సబ్బులు తదితరాలను వినియోగించుకున్న తరవాత వాటిని యథాస్థానంలో ఉంచడం అలవాటు చేయాలి.
- ఇంట్లో బూజులు దులపడం, మొక్కలకు నీళ్లు పోయడం, పరిసరాల్లో చెత్తచెదారం లేకుండా శుభ్రం చేయడం లాంటి పనులు నేర్పించాలి.



వినూత్నం

పచ్చని ప్రకృతి నడుమ గుడారం వేసుకుని ప్రకృతి అందాలను ఆస్వాదించే 'క్యాంపింగ్' గురించి మనందరికీ తెలుసు. అయితే ఈ అనుభవానికి మరింత గ్లామర్‌ను జోడించి, సరికొత్త 'గ్లాంపింగ్' పోకడకు శ్రీకారం చుట్టింది కేరళకు చెందిన ఎలీనా థామస్. కొడైకెనాల్‌కు దగ్గర్లోని పూంబరాయ్ గ్రామంలో 'లక్స్‌గ్లాంప్' ఇకో రిసార్ట్స్‌తో వినూత్న గ్లాంపింగ్ అనుభవాలను పంచుతున్న ఎలీనా 'నవ్య'తో పంచుకున్న విశేషాలివి.



గ్లాంపింగ్‌తో పర్యాటకానికి కొత్త కళ

నాకు చిన్నప్పటి నుంచి కొత్త ప్రదేశాలను సందర్శించడమంటే చాలా ఇష్టం. ఇదే ఆసక్తి పెళ్లయ్యాక కూడా కొనసాగింది. మా వారు యాంటోనీ థామస్‌తో కలిసి యూరప్ మొత్తం పర్యటించాను. నిర్జనమైన చల్లని ప్రాంతాల్లోని గాజు క్యాబిన్లు మొదలు ఆకట్టుకునే ఆల్పైన్ లాడ్జీలు, డోమ్స్, బబుల్ రిట్రీట్స్‌లో కూడా బస చేశాం. కానీ ఇలాంటి అనుభవాన్ని అందించే సౌకర్యవంతమైన బసలేవీ మన దేశంలో నాకు కనిపించలేదు. ఎలాంటి పర్యాటక ప్రాంతానికి వెళ్లినా పూర్తి విలాసవంతమైన హోటళ్లు లేదా ప్రాథమిక వసతులు కూడా లేని క్యాంపింగ్ గుడారాలు మాత్రమే మాకు కనిపించాయి. కానీ పిల్లలతో, పెద్దలతో కలిసి ఒక ప్రశాంతమైన ప్రాకృతిక ప్రదేశంలో కొన్ని రోజులు సురక్షితంగా గడపాలనుకుంటే, అందుకు తగిన ఏర్పాట్లు బసలో ఉండి తీరాలి. ఆ బస అందమైన ప్రకృతి మధ్యలో ఉండాలి. దాన్లో అన్నిరకాల ఆధునిక సదుపాయాలూ ఉండాలి. ఆ ఆలోచనతో గ్లాంపింగ్‌లో భాగంగా 2018లో 'లక్స్‌గ్లాంప్'కు శ్రీకారం చుట్టాం!

> మాది కేరళలోని త్రిస్సూరు. నేను ఎమ్‌బిఎ చదివాను. మా వారు యాంటోనీ థామస్, బిజినెస్ డెవలపర్. వృత్తి రీత్యా మేం దుబాయ్‌లో స్థిరపడ్డాం! లగ్జరీతో పాటు క్యాంపింగ్ అర్థం స్ఫురించేలా మా ఇకో రిసార్ట్‌కు లక్స్‌గ్లాంప్ అనే పేరును ఎంచుకున్నాం.

ప్రకృతి, విలాసాలు కలగలసి...

బస కోసం సంప్రదాయ నిర్మాణాలకు బదులుగా డోమ్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకున్నాం. అందుకోసం పచ్చని ప్రకృతికి ఆలవాలమైన కొడైకెనాల్, మున్నార్‌లలో లక్స్‌గ్లాంప్‌లను నెలకొల్పాం. దక్షిణ భారతదేశంలో ఇలాంటి డోమ్ నిర్మాణాలు ఎక్కడా లేవు. కాబట్టి ఈ వినూత్నమైన డోమ్ స్ట్రక్చర్స్ నిర్మించడం కోసం ఎంతో కష్టపడ్డాం. ముడి సరుకులన్నిటినీ చైనా, బాలిల నుంచి దిగుమతి చేసుకున్నాం. ఎక్కడా రాజీ పడకుండా, అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా కుటుంబమంతా సౌకర్యంగా బస చేయడానికి తగిన ఏర్పాట్లను డోమ్స్‌లో కల్పించాం. ప్రత్యేకించి లక్స్‌గ్లాంప్ కోసం, కొడైకెనాల్‌కు పాతిక కిలోమీటర్ల దూరంలోని పూంబరాయ్ గ్రామాన్ని ఎంచుకోడానికి కూడా ప్రత్యేక కారణం ఉంది. కోలాహలానికి దూరంగా ప్రశాంతమైన పరిసరాలను వెతుక్కుంటూ కొడైకెనాల్ చేరుకున్నప్పుడు మాకీ కొండ ప్రాంతం కనిపించింది. అప్పట్లో ఈ ప్రాంతమెంతో వెనకబడి ఉంది. సరైన రోడ్డు సదుపాయాలు కూడా లేవు. కానీ శ్రమకోడ్చి లక్స్‌గ్లాంప్‌ను నిర్మించిన తర్వాత, పర్యాటకుల తాకిడి పెరగడంతో ఈ గ్రామానికి కొత్త కళ చేకూరింది. ప్రయాణ సదుపాయాలు కూడా పెరిగాయి. కొందరు స్థానికులకు లక్స్‌గ్లాంప్‌లో ఉద్యోగాలు కూడా కల్పించాం.



వైఫై, టివి లేకుండా....

లక్స్‌గ్లాంప్‌లో బస చేసే అతిథులకు కల్తీ లేని ప్రాకృతిక అనుభవాన్ని అందించాలన్నది మా సంకల్పం. కాబట్టి అత్యవసరమైనప్పుడు మినహా వైఫై సదుపాయాలను అందించకూడదని నిర్ణయించుకున్నాం. అతిథులను ప్రకృతికి మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతోనే డోమ్స్ లోపల టివి సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయలేదు. భవిష్యత్తులో ఇదే తరహా గ్లాంపింగ్ నిర్మాణాలను భారతదేశంలోని మరిన్ని పర్యాటక ప్రదేశాలకు విస్తరించాలన్నది మా సంకల్పం.

• గోగుమళ్ల కవిత

కస్తూరి పుచ్చకాయ మిల్క్‌షేక్!

వేసవిలో తియ్యని కస్తూరి పుచ్చకాయలు (మస్క్ మిలన్) లభిస్తాయి. వీటిలో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఆరోగ్యానికి మంచిది. వీటికి వేసవి తాపాన్ని తగ్గించే శక్తి కూడా ఉంటుంది. ఈ కస్తూరి పుచ్చకాయతో మిల్క్‌షేక్ ఎలా చేయాలో తెలుసుకుందాం..



తయారీ విధానం

- బాగా పండిన కస్తూరి పుచ్చకాయను తీసుకొని.. దాని లోపల ఉన్న గుజ్జును మిక్సీలో వేసి బాగా తిప్పాలి. దానిలో ఒక గ్లాసు చల్లటి పాలను, తేనెను, పావు స్పూను వెనీలా ఎసెన్స్‌ను వేసి మరో సారి తిప్పాలి.
- దీనిని ఐస్ ముక్కలు వేసిన ఒక గ్లాసులో పోయాలి. మిల్క్‌షేక్ చిక్కగా కావాలనుకొనేవారు పాలను ఫ్రీజర్‌లో పెట్టి .. అది గట్టిపడిన తర్వాత నేరుగా మిక్సీలో వేయవచ్చు.
- పిల్లలకు ఇచ్చే సమయంలో కొద్దిగా ఐస్‌క్రీమ్ వేస్తే రుచి ఇంకా పెరుగుతుంది.

బరువు ఎప్పుడు చూసుకోవాలి..?

మనం సరిగ్గా ఎంత బరువున్నామో తెలియాలంటే విధిగా కొన్ని నియమాలు పాటించాలని నిపుణులు చెబుతున్నారు. వాటి గురించి తెలుసుకుందాం...



- ఉదయం పూట నిద్ర లేవగానే ఖాళీ కడుపుతో బరువును పరీక్షించుకోవాలి. అప్పుడే సరైన బరువు తెలుస్తుంది.
- వారానికి ఒకసారి బరువును పరీక్షించుకోవడం మంచిది. ప్రతిరోజూ శరీరంలో నీటి శాతం, ఆహారం తీసుకునే విధానం మారుతూ ఉంటాయి. వీటివల్ల బరువులో హెచ్చు తగ్గులు కనిపించవచ్చు. కాబట్టి ప్రతిరోజూ బరువు చూసుకోకూడదు.
- ప్రతీ వారం.... ఒకే రోజున ఒకే సమయానికి ఒకే దుస్తులు ధరించి పరీక్షించుకుంటే కచ్చితమైన బరువు తెలుస్తుంది.
- నెలసరి సమయంలో హార్మోన్ల మార్పుల కారణంగా శరీరంలో నీరు నిలుస్తుంది. కడుపు ఉబ్బరంగా కూడా అనిపిస్తూ ఉంటుంది. ఈ సమయంలో బరువు చూసుకోకూడదు.
- మలబద్ధకం ఉన్న సమయంలో కూడా బరువు చూడకూడదు. తరచూ నీళ్లు తాగుతూ పీచుపదార్థాలు ఉన్న ఆహారాన్ని తీసుకుంటూ సమస్య తీరిన తరవాత మాత్రమే బరువు చూసుకోవాలి.
- రాత్రి పూట పడుకునేముందు బరువు చూడకూడదు.
- భోజనం చేసిన వెంటనే బరువు పరీక్షించుకోకూడదు. తిన్న తరవాత కనీసం పన్నెండు నుంచి ఇరవై గంటలు ఆగిన తరవాతే బరువు చూసుకోవాలి.

అందమైన చర్మం కోసం పానీయాలు..!

సరైన పోషకాలు అందినప్పుడే చర్మం అందంగా కనిపిస్తుంది. ఈ వేసవిలో ఆరోగ్యకరమైన పానీయాలు సేవించి చక్కని చర్మాన్ని సొంతం చేసుకోవచ్చు. చర్మాన్ని మెరిపించే పానీయాలు ఇవే...

- ఎండాకాలంలో తేనె కలిపిన గ్రీన్ టీ తాగడం మంచిది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని టాక్సిన్లను బయటికి పంపుతాయి. దీంతో చర్మం మృదువుగా మారుతుంది.
- ఒక గ్లాసు నీటిలో రెండు చెంచాల నిమ్మరసం, ఒక చెంచా అల్లం రసం కలుపుకుని తాగితే చర్మానికి కొత్త కాంతి లభిస్తుంది.
- ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్లలో ఒక చెంచా కలబంద జ్యూస్ కలుపుకుని తాగితే చర్మం తేమగా ఉంటుంది. ఎండ వల్ల కమిలిన చర్మం యథాస్థితికి వస్తుంది. ముఖం మీద మొటిమలు రావు.
- ఒక గ్లాసు వేడి నీళ్లలో చిటికెడు పసుపు వేసుకుని తాగితే చర్మం బిగుతుగా మారుతుంది. పసుపులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చర్మ సమస్యలను నిరోధిస్తాయి.
- వేసవికాలంలో వారానికి రెండుసార్లు నారింజ రసం తాగుతూ ఉంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరిగి చర్మం మీద ముడతలు మాయమవుతాయి.



- ప్రతిరోజూ క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల ఎ, కె, సి విటమిన్లు అంది చర్మం ప్రకాశవంతంగా కనిపిస్తుంది.
- పుచ్చకాయలో ఎక్కువగా నీరు ఉంటుంది. కొద్దిగా ఫైబర్, గ్లూకోజ్ తదితరాలు కూడా ఉంటాయి. తరచూ పుచ్చకాయ రసం తాగుతూ ఉంటే చర్మం ఛాయగా ఉంటుంది.
- ప్రతిరోజూ కీర దోస జ్యూస్ తాగితే...చర్మం పొడిబారకుండా ఉంటుంది.

బాల్యమంతా కష్టాలు... వైవాహిక జీవితం క్షణక్షణం నరకం. 34 ఏళ్ల వయసులో ముగ్గురు పిల్లలతో వీధిన పడిన నీతా... విధిని ఎదిరించి నిలిచారు. పురుషుల ఆధిపత్యం ఉన్న రవాణా రంగంలో... పదమూడు బస్సుల యజమానిగా తనదైన గుర్తింపు సాధించారు. సమాజ సేవలో కూడా 'నేను సైతం' అంటున్న నీతా ప్రయాణం గురించి ఆమె మాటల్లోనే...

ఆత్మస్థైర్యమే ఆయుధంగా...



"చిన్న వయసులో నా తోటి పిల్లలను చూస్తే నాకు చాలా అసూయగా ఉండేది. వారిలో వెల్లివిరిసే సంతోషం నాకు లేనందుకు బాధ కలిగేది. ఎందుకంటే... ఏ రోజూ రాత్రి మా అమ్మ చేతుల్లో తన్నులు తినకుండా, ఏడవకుండా నేను నిద్రపోలేదు. మా నాన్న రోజూ తాగి వచ్చి అమ్మను కొట్టేవాడు. అతణ్ణి ఎదిరించలేని నిస్సహాయతను అమ్మ నా మీద ప్రదర్శించేది. నేను పుట్టకపోయినట్టైతే... తను ఎప్పుడో ఈ లోకాన్ని వదిలేసేదాన్ని అని అనేది. నాకు ఆరేళ్ళ వయసున్నప్పుడు... నాన్న వేధింపులు భరించలేక ఆమె ఆత్మహత్య చేసుకుంది. నాన్న నన్ను పెంచలేనంటూ మా తాతయ్య ఇంట్లో వదిలేశాడు.

నిత్యం వేధింపులే...

మాది మహారాష్ట్రలోని ఒక పల్లెటూరు. బడికి వెళ్ళింది తక్కువే. అయితే చదవడం, రాయడం బాగానే నేర్చుకున్నాను. పెద్ద చదువులు చదివించే స్థోమత మా తాతయ్యకు లేదు. పద్నాలుగేళ్ళ వయసులో నాకు పెళ్ళి చేసి భారం దించుకున్నారు. అప్పటికి నా భర్తకు ఇరవై రెండేళ్ళు. ఏడాదికే మొదటి బిడ్డను కన్నాను. ముంబయిలోని అత్తవారింటికి వెళ్ళాక... నా బతుకూ మా అమ్మలాగే అయింది. నా భర్త కూడా రోజూ తాగేసి వచ్చేవాడు. నన్ను నానా మాటలతో వేధించేవాడు. దుర లవాట్ల కారణంగా అతనికి పని దొరికేది కాదు. దాంతో డిప్రెషన్‌కు గురయ్యాడు. మాకు ముగ్గురు పిల్లలు. ఒక మురికివాడలో మా నివాసం. కుటుంబ పోషణ భారం నా మీదే పడింది. ఒక స్కూల్‌లో ఆయాగా చేరాను. స్కూల్ బస్సులో పిల్లలను ఇళ్ళ దగ్గర నుంచి బడికి తీసుకువెళ్ళి, తిరిగి వారి ఇళ్ళ దగ్గర దింపడం నా బాధ్యత. ఆ సమయంలోనే తోటి ఆయాల దగ్గర స్కూటర్ నడపడం నేర్చుకున్నాను. నా ఉత్సాహం చూసి... స్కూల్ వ్యాన్లు, బస్సులు నడపడం అక్కడి డ్రైవర్లు నేర్పించారు. ఇదంతా నా భర్తకు నచ్చలేదు. ఆయా పని మానేయాలని గొడవ చేసేవాడు. నిత్యం శారీరకంగా, మానసికంగా హింసించేవాడు. ఇదే పరిస్థితి కొనసాగితే... పిల్లల బతుకు కూడా నా మాదిరిగానే అవుతుందనుకున్నాను. వారికి మంచి భవిష్యత్తు కావాలంటే ఈ వాతావరణంలో వాళ్ళు పెరగకూడదనిపించింది. అలా పెళ్ళైన ఇరవై ఏళ్ళ తరువాత నా భర్తను విడిచి పెట్టాలని నిశ్చయించుకున్నాను.

ఎనిమిదేళ్ళ శ్రమ

భర్తను వదిలి వచ్చాక ఎన్నో ఇబ్బందులు ఎదురైనా... ఏనాడూ ఆత్మస్థైర్యాన్ని కోల్పోలేదు. నేను నేర్చుకున్న డ్రైవింగ్ నాకు ఆసరాగా నిలిచింది. లైసెన్స్ తీసుకున్నాను. నేను పని చేస్తున్న స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి... వ్యాన్ డ్రైవర్‌గా కొత్త జీవితం మొదలుపెట్టాను. నా భర్త, అతని మిత్రులు నన్ను రకరకాలుగా వేధించారు. అనరాని మాటలెన్నో అన్నారు. డ్రైవర్‌గా పనిచేసే మహిళ అంటే సమాజానికి కూడా చిన్నచూపు ఉంటుంది. అయినా నేను కుంగిపోలేదు. పని ఉండని సమయాల్లో నా పిల్లలతో కలిసి చదువుకోవడం మొదలుపెట్టాను. బ్యాంక్ అధికారులను కలిసి, నా కథ చెప్పాను. వ్యాన్ కొనుగోలు చేయడానికి రుణం ఇవ్వాలని కోరాను. మా స్కూల్ యాజమాన్యం హామీతో రుణం మంజూరయింది. కొత్త ప్రయాణం ఆరంభమయింది. నా భర్తతో విడాకులు తీసుకున్నాను. పిల్లల చదువుకు, మేము జీవించడానికి అయ్యే ఖర్చులు మినహా... మిగిలిన డబ్బును పొదుపుచేశాను. అప్పును సకాలంలో తీర్చడంతో... బస్సు కొనుగోలుకు రుణం దొరికింది. అప్పుడే 'శ్రీ నీతా ట్రావెల్స్' పేరిట ఒక సంస్థను ప్రారంభించాను. దాదాపు ఎనిమిదేళ్ళపాటు నేను పడ్డ శ్రమ ఫలితాన్ని ఇచ్చింది. ఇప్పుడు మా ట్రావెల్స్ ద్వారా పదమూడు బస్సులు నడుపుతున్నాను. ఎక్కువశాతం బడిపిల్లల కోసమే తిరుగుతాయి. వాటిద్వారా ముప్పై మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నాను.



ధైర్యంగా నిలబడాలి...

మరోవైపు నేను నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరింది. నా పిల్లలు బాగా చదువుకున్నారు. మా అబ్బాయి కెనడాలో స్థిరపడ్డాడు. అమ్మాయిలిద్దరూ నాకు వ్యాపారంలో సాయం చేస్తున్నారు. నేను డిగ్రీ పూర్తి చేశాను. మా ట్రావెల్స్‌కు సంబంధించిన అన్ని వ్యవహారాలు నేనే చూస్తాను. 'నీతా ఫౌండేషన్' పేరుతో ఒక సంస్థను స్థాపించి... పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నాను. ఇప్పుడు నన్ను కలిసే అమ్మాయిల్లో చాలామంది నేనే వారికి స్ఫూర్తి అని చెబుతూ ఉంటారు. మీలా ధైర్యంగా ఉండాలని కోరుకుంటూ ఉంటామంటారు. ధైర్యంగా నిలబడితే అనుకున్నవి సాధించగలమని నేను చెబుతాను. పెళ్ళి అనేది మహిళలకు అంతిమ గమ్యంగా సమాజం పరిగణిస్తుంది. వైవాహిక జీవితంలో హింసకు గురైనవారిలో ఎంతోమంది దాన్ని మౌనంగా భరిస్తున్నారు. లోకం ఏమనుకుంటుందోనన్న భయం, ఆర్థికపరమైన అభద్రత, పిల్లల భవిష్యత్తుపై బెంగ.. ఇలా దీనికి ఎన్నో కారణాలున్నాయి. తలరాతను తిట్టుకుంటూ, కష్టాలను భరించినంత కాలం... జీవితం మరింత దుర్భరంగా మారుతుందే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదు. విధిని ఎదిరించి పోరాడితేనే గెలుపు అందుతుంది. దానికి నేనే ఉదాహరణ."

అల్లంతో కొలెస్ట్రాల్‌కు చెక్

శరీరంలో చెడు కొలెస్ట్రాల్ చేరడం వల్ల పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా రక్తప్రసరణ వ్యవస్థ మందగిస్తుంది. దీంతో శరీర భాగాలకు రక్తాన్ని పంపడం కోసం గుండె ఎక్కువగా కష్టపడాల్సి వస్తుంది. క్రమంగా గుండె బలహీనమవుతుంది. ఇలాంటి పరిస్థితులకు కారణమైన చెడు కొలెస్ట్రాల్‌ను నివారించడానికి అల్లం ఉపకరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అల్లాన్ని ఎలా వాడాలో తెలుసుకుందాం...



- అల్లాన్ని శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కోసి మెత్తని పేస్టులా చేయాలి. ఒక గిన్నెలో ఒక గ్లాసు నీళ్లు పోసి అందులో ఒక చెంచా అల్లం పేస్టు వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే ఈ నీటిని బాగా మరిగించి గ్లాసులో పోసుకుని మెల్లగా తాగాలి. ఇలా వారానికి రెండుసార్లు తాగుతూ ఉంటే శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది.
- స్టవ్ మీద గిన్నె పెట్టి అందులో ఒక గ్లాసు నీళ్లు పోసి అయిదు అల్లం ముక్కలు వేసి బాగా ఉడికించాలి. తరవాత ఈ నీళ్లను గ్లాసులోకి వడబోసి అందులో మూడు చెంచాల నిమ్మరసం కలుపుకొని తాగాలి. వారానికి ఒకసారి ఇలా తాగితే గుండె సిరల్లో పేరుకున్న కొలెస్ట్రాల్ కరిగిపోతుంది.
- ఒక అంగుళం పొడవున్న అల్లం ముక్కను సన్నగా తురమాలి. ఈ అల్లం తురుములో ఒక చెంచా బెల్లం పొడి కలపాలి. ఈ మిశ్రమాన్ని ఉదయాన్నే ఖాళీ కడుపుతో తింటే శరీర భాగాల్లో పేరుకున్న చెడు కొలెస్ట్రాల్ తొలగిపోతుంది. బెల్లానికి బదులు తేనె కూడా కలుపుకోవచ్చు.
- అల్లాన్ని చిన్న ముక్కలుగా కోసి కొద్దిగా ఆరబెట్టాలి. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో రెండు అల్లం ముక్కలను నోట్లో వేసుకుని నములుతూ రసాన్ని మెల్లగా మింగాలి. తరచూ ఇలా చేస్తూ ఉంటే శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పేరుకోదు. గుండె ఆరోగ్యంగా పనిచేస్తుంది.
- ఉదయాన్నే టీ పెట్టుకునేటప్పుడు అందులో చిన్న అల్లం ముక్కను కచ్చాపచ్చాగా దంచి వేయాలి. ఈ అల్లం టీ తాగడం వల్ల కూడా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ఏర్పడదు. ఒక గ్లాసు మజ్జిగలో కొద్దిగా అల్లం తురుము కలుపుకుని తాగినా మంచి ఫలితం ఉంటుంది.

పశ్చిమ డెల్టాకు 816 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): కృష్ణాపశ్చిమ డెల్టా పరిసరాల్లో తాగు నీటి అవసరాల కోసం చెరువులు, బావులు నింపుకునేందుకుగానూ, విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 816 క్యూసెక్కుల నీటిని ఆదివారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 11.8 అడుగుల నీటిమట్టం ఉండగా తూర్పుకాల్వకు 75 క్యూసెక్కుల నీరు, పశ్చిమకాల్వకు 46 క్యూసెక్కులు, నిజాంపట్నంకాల్వకు 96 క్యూసెక్కులు, కొమ్మమూరు కాల్వకు 577 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.

ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

తుళ్లూరు(దొండపాడు) ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): దొండపాడు ప్రపత్తి ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి టీటీడీ బోర్డు సభ్యులు నాట్కో సంస్థ ప్రతినిధి నన్నపనేని సదాశివరావు దంపతులు ఆదివారం హోమం నిర్వహించారు. గతంలోని ఆలయం శిథిలావస్థకు చేరటంతో గ్రామస్థుల సహకారంతో నూతన ఆలయాన్ని నిర్మిస్తున్నట్టు సదాశివరావు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పాల్గొని పూజలు నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు ధనేకుల సుబ్బారావు పలువురు గ్రామస్థులు ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరయ్యారు.



దశాబ్దకాలంగా గుంతలమయమై అధ్వానంగా మారి వందలాది మంది ప్రమాదాల బారిన పడిన తెనాలి - విజయవాడ ప్రధాన రహదారి నిర్మాణం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల కాలంలోనే పూర్తి చేసి ఎన్నికల హామీ నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలియ జేస్తూ చింతలపూడి - రేవేంద్రపాడు మధ్య బైక్‌లతో ఆదివారం జరిపిన ర్యాలీలో కూటమి నాయకులు, తెలుగుయువత పాల్గొన్నారు.

(దుగ్గిరాల, ఆంధ్రజ్యోతి)

పీహెచ్‌సీకి రెండు లక్షల విలువైన పరికరాల అందజేత

తాడేపల్లి టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో సీతానగరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఆదివారం రెండు లక్షల విలువైన ఫ్రిజ్‌లు, సోఫాలు, కుర్చీలు, పలు పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ సర్వీస్ ప్రాజెక్టు డైరెక్టర్ జొన్నా రాజేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్టు గవర్నర్ శరత్ చౌదరి మాట్లాడుతూ ప్రతి రోజూ 100మందికి పైగా రోగులు వచ్చే తాడేపల్లి పీహెచ్‌సీకి కంప్యూటర్ మిషన్, రెండు ఐరన్ బీరువాలు, ఏసీ మిషన్, వాటర్ కూలర్, 25 ప్లాస్టిక్ కుర్చీలు, 3 ఐరన్ సోఫా చైర్లు, అందజేయడం సంతోషకరంగా ఉందన్నారు. రోటరీ క్లబ్ ప్రతినిధులు ఇటువంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కొనసాగించాలని పిలుపునిచ్చారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

తాడికొండ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ రోజు పుట్టిన రోజు సందర్భంగా తాడికొండ టీడీపీ నాయకులు ఎడ్డూరి వీర హనుమంతరావు, బండ్లమూడి లింగయ్య చౌదరి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. గుంటూరుకు చెందిన డాక్టర్ రమేష్ హస్పిటల్ సారథ్యంలో ఎస్‌వీవీ హైస్కూల్ ఎదురు ఉన్న ఎర్ర చంద్రమౌళి స్థలంలో శిబిరాన్ని టీడీపీ నాయకులు ఎడ్డూరి హనుమంతరావు, మండల అధ్యక్షుడు తలశిల ప్రసన్నకుమార్ ప్రారంభించారు. వైద్యశిబిరంలో సీఎం చంద్రబాబునాయుడు పుట్టిన రోజు సందర్భంగా టీడీపీ నాయకులు కేక్ కటింగ్ చేశారు.

రెడ్ షర్ట్ వలంటీర్ల సేవలు దేశానికి అవసరం

● జంగాల అజయ్‌కుమార్

మంగళగిరిసిటీ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): దేశంలో నెలకొన్న ప్రమాద కర పరిస్థితుల నేపథ్యంలో రెడ్ షర్ట్ వలంటీర్ల సేవలు ఎంతో అవసరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. మం గళగిరి మండలం చినకాకానిలో సీపీఐ ఆధ్వర్యాన 11 రోజులుగా జరుగుతున్న జన సేవాదళ్ శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నేత లెనిన్‌బాబు అధ్యక్షతన జరిగిన సభలో అజయ్‌కుమార్ మాట్లాడుతూ జాతీయ విపత్తులు, విపత్కర పరిస్థితుల్లో జన సేవాదళ్ ఎనలేని సేవలు అందిస్తుందని చెప్పారు. 26 జిల్లాల నుంచి నవ యువకులను సమీకరించి 11 రోజులపాటు శిక్షణ ఇచ్చారన్నారు.

ఆక్వాడెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

తాడేపల్లి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం ఉండవల్లి కరకట్ట వద్ద ఉన్న ఆక్వాడెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో అసోసియేషన్ లైఫ్ చైర్మన్, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎంపిక నిర్వహించారు. అధ్యక్షుడిగా లింగిపిల్లి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు గోపాళం సాంబశివరావు, కార్యదర్శిగా యార్లగడ్డ వెంకటరమేష్‌కుమార్, సహాయ కార్యదర్శులుగా అమ్మిరెడ్డి రామిరెడ్డి, గుండు జనార్ధనరావు, కోశాధికారిగా కొల్లిపర వెంకట రామయ్య, పలువురు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ గంగరాజుకు నూతన కార్యవర్గం ధన్యవాదాలు తెలిపింది.

ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

● మసీదులు, చర్చిలు, ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు
● పలుచోట్ల అన్నదానం, రక్తదాన శిబిరాల నిర్వహణ

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం మంగళగిరిలో టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. పలుచోట్ల కేకులు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు చేసి సేవా నిరతిని చాటారు. చంద్రబాబు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేయాలని కాంక్షిస్తూ మసీదులు, చర్చిలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన భారీ కేకును ఏపీ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య స్థానిక నేతలతో కలిసి కట్ చేశారు. సీఎం చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారధి, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివశేషగిరిరావు, టీడీపీ పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నేతలు మల్లవరపు వెంకట్, గుత్తికొండ ధనుంజయరావు, బోగి కోటేశ్వరరావు, వింజమూరి ఆషాబాల, మాజేటి సూర్యవేణుగోపాలకృష్ణ, వాకా మాధవరావు, రంగిశెట్టి బాబీ తదితరులు పాల్గొన్నారు. పెదవడ్లపూడిలో జరిగిన సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల్లో మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు శివరామయ్య, నేతలు మాదల రమేష్‌బాబు, చిట్టిబొమ్మ వెంకటేశ్వర్లు, అన్నే చంద్రశేఖర్, కఠారి సాంబయ్య, జాలాది సందీప్, గడ్డిపాటి అపర్ణ తదితరులు పాల్గొన్నారు. కాజ గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయం వద్ద జరిగిన వేడుకల్లో గ్రామ టీడీపీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి, జనసేన అధ్యక్షుడు అప్పికట్ల వెంకటరత్నంనాయుడు, బీజేపీ నేత కూరాకుల బాపయ్య, కూటమి నేతలు మాణిక్యాల రవి, వల్లూరి శివయ్య, దొడ్డక గంగరాజు, గోగుల సురేష్‌కుమార్, సింహాద్రి భాస్కర్‌రెడ్డి, భూక్యా సురేష్, కుక్కమళ్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. మంగళగిరి టిడ్కో సముదాయంలో అవ్వారు సుబ్బారావు ఆధ్వర్యంలో డాక్టర్ రహీం బాషా సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.



పెదవడ్లపూడిలో కేకు కట్ చేసిన టీడీపీ నేత కిరణ్‌చంద్ తదితరులు



పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న కొమ్మారెడ్డి కిరణ్, నందం అబద్దయ్య తదితరులు

కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో..

తాడేపల్లి, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండల తెలుగుదేశం మాజీ అధ్యక్షుడు కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు 75వ పుట్టిన రోజును పురస్కరించుకుని తాడేపల్లి బైపాస్, కుంచనపల్లి, పలు ప్రాంతాల్లో మజ్జిగ, మంచినీటి చలివేంద్రాలు, పలుచోట్ల పేదలకు దుస్తుల పంపిణీ ఉండవల్లి చిగురు ఆశ్రమంలో చిన్నారులకు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. కిరణ్ మాట్లాడుతూ దాదాపు పాతిక లక్షల వ్యయంతో ఐదుచోట్ల మజ్జిగ, మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మంత్రి నారా లోకేశ్ స్ఫూర్తితో పేదల కోసం సేవా కార్యక్రమాలు చేస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పిలుపు మేరకు పేదల చేయూత కోసం పీ-4 విధానాన్ని కొమ్మారెడ్డి కిరణ్ అమలు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు కళ్లం రాజశేఖర్‌రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ, గొర్ల వేణుగోపాలరెడ్డి, చిగురుపాటి సుబ్బారావు, అన్నెం కుసుమ, పఠాన్ ఖాసింఖాన్, కాసరగడ్డ శ్రీను, పాటిబండ్ల వెంకటేశ్వరరావు, అనుమోలు వీరాంజనేయ ప్రసాద్, శంకరశెట్టి పిచ్చయ్య, కంచర్ల రంగారావు, షేక్ నాగులు, మురళి, షేక్ ఇబ్రహీం, కళ్లం గోవిందరెడ్డి, చేతన్‌రెడ్డి, వాసు, కొల్లి సురేష్, టీటీడీ బోర్డు మాజీ సభ్యులు రమణ తదితరులు పాల్గొన్నారు.

పెనుమాక, ఉండవల్లి, ప్రాతూరులో..

తాడేపల్లి మండలం పెనుమాక, ఉండవల్లి, ప్రాతూరు, కుంచనపల్లి గ్రామాల్లో సీఎం చంద్రబాబు 75వ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెనుమాకలో మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేష, గ్రామ అధ్యక్షుడు పాలెపు వీరేంద్రనాథ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. జీవనోపాధి కోసం కోటి పల్లి స్వాతి అనే మహిళకు నారా లోకేశ్ స్ఫూర్తితో కొల్లి శేష బడ్డీ కొట్టు అందజేశారు. ఈ కార్యక్రమంలో పఠాన్ జానీఖాన్, కోటా స్వర్ణలత, డోలా కళ్యాణ్, నాగార్జున, వడ్డేశ్వరం ప్రసాద్, స్థానిక నేతలు పాల్గొన్నారు. ఉండవల్లి టీడీపీ కార్యాలయంలో, ఉండవల్లి సెంటర్లో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నేతలు గాదె వినయ్, దాసరి కృష్ణ, బసివిరెడ్డి, దొప్పలపూడి జ్యోతిబసు, బొర్రా కృష్ణవందన, తోట సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ప్రాతూరులో గ్రామ అధ్యక్షుడు అరవపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, కుంచనపల్లిలో గ్రామ టీడీపీ, జనసేన నేతలు కానుగోలు కోటేశ్వరరావు, మేకల రాజా తదితరుల ఆధ్వర్యంలో, వడ్డేశ్వరంలోని తన కార్యాలయంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ నాయకులు షేక్ కాలేషా ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

దుగ్గిరాల మండలంలో..

దుగ్గిరాల, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దుతున్న, ప్రపంచంలోని విజనరీ లీడర్లలో ఒకరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని దుగ్గిరాల ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. దుగ్గిరాల, పెదపాలెం, రేవేంద్రపాడు, చిలువూరు, గొడవర్రు, ఈమని, పెనుమూలి తదితర గ్రామాల్లో చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పసుపులేటి రవియాదవ్ ఆధ్వర్యంలో శివాలయం సెంటర్లో చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా ఎంపీపీ షేక్ జబీన్, టీడీపీ మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, మాజీ ఎంపీపీలు, వెనిగళ్ల శ్రీకృష్ణప్రసాద్, ఉన్నం ఝాన్సీ రాణి, నాయకులు గూడూరు వెంకట్రావు, గద్దె శ్రీనివాస్, తోటకూర సీతారామయ్య, వల్లూరు నరసింహారావు, డీసీసీ అధ్యక్షుడు గొర్నేని అనిల్, పర్వతనేని హర్ష, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, బీజేపీ నాయకుడు కొంగర జోగేంద్ర ప్రసాద్, నక్కా చిరంజీవి, దేవరపల్లి చంటి తదితరులు చేతుల మీదగా పేదలకు దుప్పట్లు, చీరెలు పంపిణీ చేశారు. పెద పాలెంలో కేకు కట్‌చేసిన వారిలో ఎంపీటీసీ పుతుం బాక సాయికృష్ణ, సర్పంచ్ పాటిబండ్ల కృష్ణప్రసాద్ తదితరులులు పాల్గొన్నారు.



దుగ్గిరాల శివాలయం సెంటర్లో పేదమహిళలకు దుప్పట్లు, చీరెలు పంపిణీలో పాల్గొన్న ఎంపీపీ జబీన్ తదితరులు

అలుపెరుగని బాటసారి.. చంద్రబాబునాయుడు

● ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, పాల్గొన్న కూటమి నాయకులు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ప్రజల సంక్షేమానికి ఎంతదూరమైన ప్రయాణించే అలుపెరుగని బాటసారి నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. స్థానిక విద్యానగర్ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన శుభాకాంక్షాలు తెలిపారు. ఈ సందర్భంగా బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ ప్రజలతో మమేకమయ్యే నాయకుడు చంద్రబాబునాయుడు అని కొనియాడారు. అనంతరం అమరావతి రోడ్డులోని ఐడీ ఆస్పత్రిలోని రోగులకు, సహాయకులకు పండ్లును పంపిణీ చేసి, ఆస్పత్రి ఎదుటగా ఉన్న చలివేంద్రాన్ని ప్రారంభించారు. గోరంట్ల శ్రీవేంకటేశ్వర ఆలయంలో జరిగిన పూజలలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, గింజుపల్లి వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



చంద్రబాబు జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న గింజుపల్లి వెంకటేశ్వరరావు

ప్రత్తిపాడు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక పార్టీ కార్యాలయంలో రైతు మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు చంద్రబాబు నాయుడు జన్మదిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం స్థానిక వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గింజుపల్లి శివరామప్రసాద్, కల్లూరి శ్రీనివాసరావు, చెన్నుబోయిన శ్రీనివాసరావు, కాకాని సురేష్, శ్రీకాంత్, కాసుపెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెదనందిపాడు మండలంలో..

పెదనందిపాడు, ఏప్రిల్, 20 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రధాన కూడళ్లలో జన్మదిన కేక్‌లు కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గ్రామ టీడీపీ అధ్యక్షుడు రావి శివరామకృష్ణయ్య మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బండి నాగబాబు, చెన్నుపాటి సురేంద్ర, సంగం డెయిరీ డైరెక్టర్ గొల్లపూడి శ్రీనివాసరావు, నాయకులు దివ్వి నాగరాజు, చెన్నుపాటి శివనాగేశ్వరరావు, రామినేని శ్రీనివాసరావు, పాటిబండ్ల మురళీ, కన్నెగంటి చలమయ్య, బండి కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నవ్యాంధ్ర నిర్మాత నారా చంద్రబాబునాయుడు

● డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్య చౌదరి



సీఎం చంద్రబాబు పుట్టినరోజు కేక్‌ను కట్ చేస్తున్న టీడీపీ మండల నాయకులు

కాకుమాను, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): నవయుగ నవ్యాంధ్ర నిర్మాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్య చౌదరి అన్నారు. స్థానిక పార్టీ మండల కార్యాలయంలో ఆదివారం చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వ హించారు. భారీ కేక్‌ను కట్‌చేసి నాయకులు పంచి పెట్టారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు నువ్వుల సునీల్ చౌదరి, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కల అగస్టీన్, గ్రామ అధ్యక్షుడు నల్లమోతు పూర్ణచంద్రరావు ప్రసంగించారు. కార్యక్రమంలో నన్నపునేని ప్రేమచంద్, ఆరే అంకమ్మ చౌదరి, ఎన్ వెంకట్రావు, రాజేష్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అప్పాపురంలో మాజీ ఎంపీపీ శరత్‌బాబు, బోడిపాలెంలో చెన్నుపాటి రామకృష్ణ, బీకే పాలెంలో కాండ్రు శ్రీనివాసరావు, అప్పారావు, కొమ్మూరులో అగస్టీన్ బాబు, గార్లపాడులో గ్రామ సర్పంచ్ సురేష్‌బాబు, కొండబాలవారిపాలెంలో పెద్ది రవీంద్రబాబు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

సీఎం చంద్రబాబు తెలుగు జాతి సంపద

● రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు



శ్రీనీలంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి ఆలయలో అన్నదానం చేస్తున్న గోనుగుంట్ల కోటేశ్వరరావు



అనంతవరంలో చంద్రబాబు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు, బాలురు

ఫిరంగిపురం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : చంద్రబాబు తెలుగుజాతి సంపద రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని గుండాలపాడులో గల శ్రీనిదానంపాటి ఉండమ్మ శ్రీలక్ష్మి అమ్మవారి పీఠంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదానం చేసిన ఆయన మాట్లాడారు. చంద్రబాబు ఆలోచనలు, నిత్య నూతనమని, పదవి కన్నా తెలుగు జాతి ఔన్నత్యం ముఖ్యమని, ప్రధాని పదవిని తెజించి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసమే ఆయన పాటు పడ్డారన్నారు. గుండాలపాడు గ్రామంలోని సచివాలయంలో సర్పంచ్ కాండ్రు దాసయ్య ఆధ్వర్యంలో పది కేజీల కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో జిల్లా సర్పంచుల సంఘం కార్యదర్శి కంభం పెదబాబు, సొంటినేని బొల్లారావు, హైకోర్టు న్యాయవాది మల్లాది కోటేశ్వరరావు, వై రామకృష్ణ, షేక్ మహమ్మద్ యాకూబ్ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

తాడికొండ మండలంలో..

తాడికొండ, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు ఆదివారం నియోజకవర్గం కార్యాలయం, మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ నియోజకవర్గ కార్యాలయంలో టీడీపీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ సీనియర్ నాయకుడు ఎడ్డూరి హనుమంతరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నిడుముక్కల, కంతేరు, లాం, మోతడక, పొన్నెకల్లు, దామరపల్లి, గరికపాడు, బండారుపల్లి, రావెల, బేజాత్‌పురం, ముక్కామల, పాములపాడు, తదితర గ్రామాల్లో చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు తలశిల ప్రసన్నకుమార్, యడ్లపల్లి సాంబశివరావు, గుంటు పల్లి మధుసూదనరావు, గట్టిపాటి సాంబశివరావు, చిగురుపాటి అనూప్, తెలుగు యువత పాల్గొన్నారు.

తాడికొండలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనాలు నిర్వహించారు. గంగవరపు బ్రదర్స్, జొన్నలగడ్డి బ్రదర్స్ సహకారంతో 1200 మందికి ప్రసాదాలు పంపిణీ చేశారు.

రాష్ట్ర మేదరి బీసీ సాధికారసమితి కన్వీనర్ ధూళిపాళ్ల ఏసుబాబు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

మేడికొండూరు మండలంలో..

మేడికొండూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మేడికొండూరు మండలంలోని పలు గ్రామాల్లో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు. భారీ కేక్‌లను కట్‌చేసిన కార్యకర్తలు అందరికీ పంపిణీ చేశారు. మేడికొండూరులో జరిగిన కార్యక్రమంలో ఫిరంగిపురం వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నార్నె శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ఘని తదితరులు ప్రసంగించారు. పేరేచర్లలో జరిగిన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు పాములపాటి శివన్నారాయణ, గ్రామ సర్పంచ్ దేవరకొండ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజధాని గ్రామాల్లో..

తుళ్లూరు, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): రాజధాని గ్రామాల్లో సీఎం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించి అభిమానం చాటుకున్నారు. అనంతవరం గ్రామ టీడీపీ అధ్యక్షుడు బండ్ల సూరిబాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. గీతా మందిరం సెంటర్, లైబ్రరి సెంటర్లలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాకచర్ల వీరాంజనేయులు, ముప్పవపు బుజ్జి, నూతక్కి కొండయ్య, సురేష్ తదితరలు పాల్గొన్నారు. రాయపూడి, ఉద్దండ్రాయునిపాలెం, వెలగపూడి, వెంకటపాలెం, తదితర రాజధాని గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

నాటికలే కళలకు పునాది

● రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారుడు జనాబ్ మహ్మద్‌షరీఫ్



సమావేశంలో మాట్లాడుతున్న జనాబ్ మహ్మద్‌షరీఫ్

పెదనందిపాడు(వరగాని), ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని వరగానిలో ఆంధ్ర రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి వారి సౌజన్యంతో లావు వెంకటేశ్వర్లు, కల్లూరి నాగేశ్వరరావు కళాపరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆహ్వాన నాటికల పోటీలు ఆదివారం మూడో రోజుతో ముగిశాయి. కొలసాని సాంబశివరావు కళా ప్రాంగణంలో తొలుత మాజీ శాసనమండలి చైర్మన్, రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారులు జనాబ్ మహ్మద్‌షరీఫ్, ఎన్టీఆర్ కళాపరిషత్ సభ్యురాలు శ్రీదేవిలు జ్యోతి ప్రజ్వలన చేసి నాటికలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలు అంతరించిపోతున్న నేటి సమాజంలో ఈ ప్రాంతంలో కళాపరిషత్ ద్వారా నాటికలకు పూర్వ వైభవం తీసుకువస్తున్న పరిషత్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించేందుకు కళాపరిషత్ సభ్యులు అవిశ్రాంతంగా పోరాటం చేస్తున్నారన్నారు. ఇదే విధంగా కళాకారులను మరింత ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని పిలుపునిచ్చారు. తొలినాటికగా విశ్వభారతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారి స్వేచ్ఛ, ద్వితీయ నాటికగా యువభేరి థియేటర్స్ హైదరాబాద్ వారి నా శత్రువు, తృతీయ.. ఉషోదయ కళానికేతన్ కట్రపాడు వారి కిడ్నాప్ నాటిక ప్రదర్శించారు. అనంతరం మహ్మద్‌షరీఫ్‌ను కళాపరిషత్ సభ్యులు, అమరావతి పరిరక్షణ సమితి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా నాగభూషణం, సత్యనారాయణ, రామాంజనేయులు వ్యవహరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, అమరావతి జేఏసీ అధ్యక్షుడు పీవీ మల్లికార్జునరావు కన్వీనర్ పువ్వాడ సుధాకర్, బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, కళాపరిషత్ గౌరవాధ్యక్షులు అధ్యక్ష కార్యదర్శులు ముద్దన రాఘవయ్య, పోపూరి నాగేశ్వరరావులు, రావు తదితరులు పాల్గొన్నారు.

10న పాలపర్రు హైస్కూల్ వజ్రోత్సవాలు

● లోగోను ఆవిష్కరించిన మాజీ మంత్రి మాకినేని

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): మే 10న జరిగే పెదనందిపాడు మండల పాలపర్రు శ్రీనరసింహ గవర్నమెంట్ హైస్కూల్ డైమండ్ జూబ్లీ వేడుకలకు సంబంధించిన లోగోలను స్థానిక లక్ష్మీపురం కాటన్ అసోసియేషన్ సమావేశ మందిరంలో మాజీ మంత్రి మాకినేని పెద్ద రత్తయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో వజ్రోత్సవ కార్యక్రమాల కమిటీ నాయకులు చిట్టినేని శివ కోటేశ్వరరావు, పాఠశాల కమిటీ పూర్వ అధ్యక్షులు, కార్యదర్శి మణికుమార్, మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పెదనందిపాడు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని అబ్బినేనిగుంటపాలెం ఎంఆర్ జడ్పీ పాఠశాలలో 1972-74, 1992-94 సంవత్సరం పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. సరదాగా ఒకరినొకరు పలకరించుకుంటూ వారి కుటుంబ సభ్యులను పరిచయం చేసుకుంటూ సరదాగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. గ్రామాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల శాతం పెంచేందుకు తదితర అంశాల గురించి చర్చించారు. మాకినేని రామయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



గురువులతో పూర్వ విద్యార్థులు

జీసెస్ పునరుత్థానం ప్రపంచానికి మహోదయం

● బిషప్ చిన్నాబత్తిన భాగ్యయ్య



ఈస్టర్ దివ్య పూజా బలిలో మాట్లాడుతున్న బిషప్ చిన్నాబత్తిన భాగ్యయ్య

ఫిరంగిపురం, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): జీసెస్ పునరుద్ధానం ప్రపంచానికి మహోదయమని గుంటూరు బిషప్ చిన్నాబత్తిన భాగ్యయ్య అన్నారు. శనివారం అర్ధ రాత్రి 12 గంటలకు ఫిరంగిపురంలోని బాల ఏసు చర్చి ఆవరణలో ఈస్టర్ పండుగ సమష్టి దివ్య పూజాబలిలో ఆయన మాట్లాడారు. పాపాలను తీసివేయటం కోసం ఎన్నో కష్టాలను అనుభవించి జీసెస్ శిలువలో మరణించారన్నారు. ఆయన జీవితం మానవాళికి ఆదర్శం అన్నారు. సాయంత్రం 7 గంటలకు పునరుత్థాన జీసెస్ స్వరూపాన్ని జపాలు చెప్పుకుంటూ ప్రార్థనలు చేస్తూ వందలాది మంది భక్తులు వెంట రాగా పుర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో బాల ఏసు చర్చి ఫాదర్ మాలపాటి పాతిమా మర్రెడ్డి తదితర గురువులు, కన్యాస్త్రీలు, గుడి పెద్దలు, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

అద్దంకమ్మవారికి వైభవంగా లక్ష మల్లెల పూజ



లక్ష మల్లెల పూజలో పాల్గొన్న మహిళా భక్తులు

వట్టిచెరుకూరు, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): వట్టిచెరుకూరు గ్రామ ఇలవేల్పు, ఆరాధ్య దైవంగా కుల, మతాలకతీతంగా అద్దంకమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం లక్ష మల్లెల పూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈనెల 23వ తేదీన గ్రామంలో మారెమ్మ కొలుపుతో తిరునాళ్ల ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన లక్ష మల్లెల పూజలో అర్చకులు కృష్ణ స్వామి, బ్రహ్మం దంపతులు అమ్మవారిని శోభాయమానంగా అలంకరించారు. పూజా కార్యక్రమానికి గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): అగ్ని మాపక వారోత్సవాలు ఆదివారం 7వ రోజు వారం రోజులు పాటు పొన్నూరు పట్టణంలోని పలు ప్రాంతాలలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రమాదాల నివారణపై నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు తెనాలి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మధుసూధనరావు చేతులమీదగా బహుమతులు అందించారు. కార్యక్రమంలో అగ్నిమాపకశాఖ అధికారి ప్రసాదరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న చంద్రబాబు

● ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్



చంద్రబాబు జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న టీడీపీ సీనియర్ నేత డాక్టర్ దక్షిణామూర్తి, రమేష్ తదితరులు



చంద్రబాబు జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న గణేష్ యూత్ కన్వీనర్ మురళి, సిస్టర్ హృదయమేరి, శ్రీధర్ తదితరులు

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ కొనియాడారు. ఆదివారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ హాజరై కేక్‌లను కట్‌చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని నవాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దుతున్న రూపశిల్పి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 75 ఏళ్ల వయస్సులో కూడా నవ యువకుడి వలే రాష్ట్రాభివృద్ధి కోసం తపిస్తున్నారని కొనియాడారు. చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు అన్నారు. నూతన సంస్కరణల ద్వారా రాష్ట్ర ప్రగతిని మార్చివేశారని కొనియాడారు. సాంకేతిక విప్లవంతో పేద రైతుల కుటుంబాలలోని యువకులు సాంకేతిక రంగంలో రాణించి దేశ విదేశాలలో స్థిరపడేలా చేయడంలో చంద్రబాబు కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే చేబ్రోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు షైలా వెంకట రామరాజు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు నాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్‌లు కోసి పంచి పెట్టారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి పాటుబడే నాయకుడు చంద్రబాబు

తెనాలి, మారీసుపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుబడే ముఖ్యమంత్రి చంద్రబాబు అని టీడీపీ సీనియర్ నేత డాక్టర్ పాటిబడ్ల దక్షిణామూర్తి అన్నారు. స్థానిక శివాజీచౌక్‌లోని కాళీమాత దేవాలయం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను టీడీపీ సీనియర్ నేత గుమ్మడి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత టీడీపీ సీనియర్ నేత డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని గుమ్మడి రమేష్‌తో కలసి కాళీమాత దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తూ, మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకుడు నన్నపనేని బసవయ్య, వెనిగళ్ల శివప్రసాద్, వాసుదేవ నాయుడు, గుమ్మడి రవీంద్ర, కిషోర్, జెమిని బాలకృష్ణ, సుధీర్, పాటిబండ్ల గోపి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

విజనరీ లీడర్ చంద్రబాబు

● గణేష్ యూత్ కన్వీనర్ టీడీపీ సీనియర్ నేత మురళి

తెనాలి, మారీసుపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తెలుగు రాష్ట్రాలను యావత్ దేశంలోనే గర్వకారణంగా తీర్చిదిద్దిన మార్గదర్శకుడు విజనరీ లీడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని గణేష్ యూత్ కన్వీనర్ టీడీపీ సీనియర్ నేత వీరవల్లి మురళి అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజును పురస్కరించుకొని స్థానిక జేఎంజే స్వధార్ హోంలో ఆశ్రయం పొందుతున్న వారితో కలసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయల్లో చంద్రబాబు ప్రజల మన్నలు పొందారన్నారు. ఉమ్మడి రెండు తెలుగు రాష్ట్రాలలో ఐటీ కంపెనీలను తీసుకువచ్చి సాఫ్ట్‌వేర్ హబ్‌గా గుర్తింపు తెచ్చిన నాయకుడు చంద్రబాబే అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దివాళా తీయించి అమరావతి రాజధానిని భ్రమరావతి అంటూ రాష్ట్రాన్ని మూడు ముక్కలుగా విభజించి రాష్ట్ర ప్రజల మనోభావాలతో చెలగాటమాడారన్నారు. వైసీపీ ఐదేళ్లలో అక్రమ మద్యం, గంజాయి, మహిళలపై దాడులతో రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చారని వైసీపీ పాలనపై మురళి నిప్పులు చెరిగారు. పరిపాలనాదక్షుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్రాలలో ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా క్రైస్తవులకు వీరవల్లి మురళి శుభాకాంక్ష తెలిపారు. కార్యక్రమంలో గణేష్ యూత్ సభ్యులు ఆలపాటి కిరణ్, వీరవల్లి శ్రీధర్, ముప్పవరపు సాంబశివరావు, నసీం, ఎల్ఎంఎల్ ఖాదర్, కలాం, స్వధార్ హోం నిర్వాహకులు సిస్టర్ హృదయమేరి, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ కార్యాలయంలో..

తెనాలి, మారీసుపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు తెనాలి పట్టణ, మండల గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన కేక్‌ను పార్టీ శ్రేణులతో కలిసి కట్ చేసి అధినేతకు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆ పార్టీ నాయకులు కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో చంద్రబాబు నాయుడు జన్మదినంను పురస్కరించుకుని ఆయా పార్టీ నాయకులు అభిమానులు కేక్‌కటింగ్‌లు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.

తెలుగుయువత ఆధ్వర్యంలో...

పట్టణంలోని తెలుగు యువత ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం నందులపేటలోని జెండాచెట్టు రోడ్డులోని తెలుగు యువత కార్యాలయంలో కొల్లూరు శ్రీధర్‌యూత్, పాలడుగు ప్రణీత్ మిత్రబృందం పర్యవేక్షణలో మునిసిపల్ కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాకుమాను రాంబాబు, టీడీపీ రైతు సంఘం అధ్యక్షుడు గుమ్మడి ప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉప్పల కన్న, కొసరాజు సన్నీ, దినీష్, రావి కార్తీక్, ఆర్ఎస్‌కే, నాగుమోతు నవీన్, జితేష్, దేవినేని రవికుమార్, పాములపాటి బ్రహ్మం, చిట్టిబాబు, గోపికృష్ణ, అన్వేష్, గౌతమ్, పాలడుగు హనీత్, మిల్కీ, హర్ష, రాకేష్, జగదీష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

● కొల్లిపర, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను కొల్లిపరలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు కేక్‌కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు టీడీపీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మండలంలోని గ్రామాల్లో టీడీపీ నాయకులు చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు ఆరిమండ రాధాకృష్ణారెడ్డి, భీమవరపు లంకకోటిరెడ్డి, ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి, ఆరిమండ శివనాగమల్లిఖార్జునరెడ్డి, షేక్ రఫీ, షేక్ ఇర్ఫాన్, దాసరి నరసయ్య, కొఠారు అంజనేయులు, నక్కా సంసోన్, బొంతు చంద్రిక తదితరులు పాల్గొన్నారు.



చేబ్రోలు టీడీపీ కార్యాలయంలో సీఎం జన్మదిన వేడుకలలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



నందులపేటలో చంద్రబాబు జన్మదిన కేక్‌ను కట్‌చేస్తున్న నాయకులు

వైభవంగా లక్ష మల్లెల పూజ



పోలేరమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణంలోని ఇటికంపాడు రోడ్డులోని పోలేరమ్మ తల్లి ఆలయంలో ఆదివారం లక్షమల్లెల పూజ వైభవంగా జరిగింది. అమ్మవారి తిరునాళ్లను పురస్కరించుకుని నిర్వహించిన లక్షమల్లెల పూజలో పొన్నూరు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని మల్లెపూలతో పూజించారు. ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్, ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పోలేరమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం అమ్మవారి తిరునాళ్ల, శిడిమాను ఉత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఘనంగా భావనారాయణస్వామి కల్యాణం



భావనారాయణ స్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకస్వాములు

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణంలోని సుందరవల్లి, రాజ్యలక్ష్మీ సమేత సాక్షి భావనారాయణస్వామి కల్యాణం ఆదివారం ఘనంగా జరిగింది. కల్యాణ మహోత్సవం సందర్భంగా స్వామివార్ల ఉత్సవమూర్తులకు అర్చక స్వాములు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ప్రతిష్టించి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. కల్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



సమావేశంలో పాల్గొన్న కమిటీ అధ్యక్షుడు వెంకట్రావు, సభ్యులు

శ్రీవాసవీ ఆలయ అభివృద్ధికి కృషి

● నూతన కమిటీ అధ్యక్షుడు పెండేల వెంకట్రావు

తెనాలి అర్బన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి, ఆర్యవైశ్య సంక్షేమానికి నూతన కమిటీ కృషి చేస్తుందని కమిటీ అధ్యక్షుడు పెండేల వెంకట్రావు చెప్పారు. ఆలయ కార్యాలయ ఆవరణలో ఆదివారం సమావేశం నిర్వహించారు. కమిటీ లీగల్ ఎడ్వయిజర్‌గా న్యాయవాది మద్ది మల్లికార్జునరావును నియమించారు. మే నెల మొదటి వారంలో జరిగే అమ్మవారి జన్మదినోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని, పేద ఆర్యవైశ్యుల సంక్షేమానికి అవసరమైన కృషి చేస్తామన్నారు. కమిటీ కార్యదర్శి తాతా శ్రీనివాసరావు, పెండేల సుబ్బారావు, కూరపాటి రవి, కొల్లిపర రాధాకృష్ణమూర్తి, బచ్చు సాంబశివరావు, రమేష్, రాజేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాల్లో మజ్జిగ పంపిణీ

తెనాలి, మారీసుపేట, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని చలివేంద్రంలో శ్రీశివలింగేశ్వరస్వామి భక్త బృంద సేవా సమితి సభ్యులు చల్లని మజ్జిగను పాదచారులకు పంపిణీ చేశారు. ఆదివారం శ్రీశివలింగేశ్వరస్వామి భక్త బృందం ఏర్పాటు చేసిన చలివేంద్రంలో హ్యాపీ హ్యాటల్స్ అధినేత డాక్టర్ పావని ప్రియాంక సహకారంతో 500 మంది పాదచారులు, ప్రయాణికులకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఎస్ఎస్ఎస్ భక్త బృంద సేవా సమితి అధ్యక్షుడు కుర్రా శ్రీను పర్యవేక్షణలో సభ్యులు షేక్ మీరావలి, ఎన్ఆర్‌కే శర్మ, శ్రీను, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

● తెనాలి, మారీసుపేట: స్థానిక బోసురోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహం సమీపంలో అన్నదాత సుఖీభవ సంఘ సభ్యులు నిర్వహిస్తున్న వేసవి చలివేంద్రంలో చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. ఆదివారం అన్నదాత సుఖీభవ సంఘ సభ్యులు చీదెళ్ల చంద్రశేఖర్, శైలజ దంపతులు, కుటుంబ సభ్యుల సహకారంతో పాదచారులకు చల్లని మజ్జిగ, తాగునీరును పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

● తెనాలి అర్బన్: వేసవి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయని కాకతీయ సొసైటీ చైర్మన్ డీఎల్ కాంతారావు చెప్పారు. కొత్తపేటలోని సొసైటీ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. వైస్ చైర్మన్ గ్రంధి చంద్రమౌళేశ్వరరావు, డైరెక్టర్లు ఖలీల్, సుబ్రహ్మణ్యశాస్త్రి, బ్రహ్మాచార్యులు, పోతురాజు, లీగల్ అడ్వయిజర్ వెలినేని రామవయ్య పాల్గొన్నారు. మారీసుపేటలోని 21వ వార్డులో మజ్జిగ పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు. అర్బన్ బ్యాంకు చైర్మన్ మంగమూరి హరిప్రసాద్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ఈస్టర్



తెనాలిలో ఈస్టర్ సందేశాన్ని ఇస్తున్న పాస్టర్లు, ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు





పొన్నూరులో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ సమర్పణ రాజు

తెనాలి అర్బన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఈస్టర్ ప్రార్థనలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బోసురోడ్డులోని టౌన్‌చర్చిలో వేకువ జాము నుంచి మధ్యాహ్నం జరిగిన ప్రార్థనల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పాస్టర్లు దైవ సందేశం అందించారు. ఐతానగర్‌లోని క్రీస్తు కృపాలయం, చెంచుపేట నిత్య సహాయ మాత, ఐతానగర్‌లోని బెరాకా చర్చి, రక్షణ సైన్యం, ఇమ్మానుయేలు ప్రార్థనా ఆలయాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భానుప్రసాద్ వాక్య సందేశం అందించారు.

పొన్నూరులో...

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు, చేబ్రోలు మండలాల్లో ఆదివారం ఈస్టర్‌ను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రార్థన మందిరాలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలకు క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. క్రీస్తు శిలువ ధారణ తరువాత 3వ రోజు పునరుజ్జీవం పొందిన సందర్భంగా ఈస్టర్ డే వేడుకలను నిర్వహించారు. పాత పొన్నూరు క్రీస్తు శత వార్షిక లూథరిన్ దేవాయంలో ఈస్టర్ డే వేడుకల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలకు పాత పొన్నూరు వాసులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. పాస్టర్ రెవరెండ్ కనపర్తి ఆశీర్వాదం ఈస్టర్‌ను పురస్కరించుకుని ప్రత్యేక భక్తిగీతాలాపనలు నిర్వహించడంతో పాటు బైబిల్ నీతి సూక్తులను బోధించారు. నిడుబ్రోలులోని లూథరిన్ దేవాలయంలో పాస్టర్ సమర్పణ రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిలిచిపోయిన నిర్మాణాలు

● కఠిన నిబంధనలతో ఇల్లు కట్టేందుకు ముందుకు రాని వైనం
● కార్మికులకు పని లేక ఇబ్బందులు ● దుకాణాల్లో మందగించిన వ్యాపారం

తెనాలి అర్బన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి) : పురపాలక శాఖ జనవరిలో జారీ చేసిన జీవో కారణంగా పట్టణంలో ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయాయి. జీవో ప్రకారం.. లైసెన్స్ సర్వేయర్లు ఇంటి నిర్మాణం కోసం ప్లాన్‌వేసి ఆన్‌లైన్‌లో ఫీజులు చెల్లిస్తే అనుమతులు ఇట్టే ఇచ్చేస్తారు. ఇది బాగానే ఉన్నప్పటికీ ప్లాన్ తీసుకున్న వ్యక్తి తూచ తప్పకుండా ఇల్లు నిర్మించాలి. లేకుంటే లైసెన్స్ సర్వేయర్‌కు జరిమానాలు, లైసెన్స్ రద్దు వంటివి ఉంటాయని జీవోలో సెలవిచ్చారు. గతంలో ఈ నిబంధనలు ఉన్నప్పటికీ ఇంటిని ఎలా కట్టించుకున్నా పట్టించుకునే వారు కాదు. పట్టణంలో గజం స్థలం రూ.25 వేల నుంచి రూ.లక్షలకు చేరింది. దీంతో ప్రతి అడుగు స్థలం అత్యంత విలువైందే. పెద్ద నిర్మాణాలకు వర్తించే నిబంధనలు చిన్న స్థలాలకు కూడా పెట్టాలనుకోవడంతో ఇళ్లను నిర్మించేందుకు జనం ముందుకు రావడం లేదు. ఫలితంగా పట్టణ ప్రణాళికా విభాగం, అధికారులు, సిబ్బంది ఖాళీగా కూర్చుంటుండగా ప్రభుత్వానికి ఆదాయం కూడా పడిపోయింది. నిర్మాణాలు నిలిచిపోవడంతో ఈ రంగంపై ఆధారపడ్డ కార్మికులు వివిధ రకాల వస్తువులు విక్రయించే వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు.



శంకుస్థాపన చేసి ప్లాన్ లేక నిర్మాణం ఆగిన స్థలం

నిబంధనలు ఇలా....

ఇంటిని నిర్మించుకోవాలనుకునే వారు రోడ్డు వైపు ఐదు అడుగులు మిగిలిన మూడు వైపులా మూడు అడుగుల చొప్పున వదలాలి. వదిలిన ఈ స్థలంలోకి సన్‌షెడ్లు, శ్లాబ్ పెంపు రాకూడదు. ఇవి రావాలనుకుంటే మరో మూడు అడుగులు అన్ని వైపులా వదలుకుని ఇంటి నిర్మాణం చేసుకోవాలి. అన్ని వైపులా ఇంతేసి ఖాళీ స్థలం వదిలి వేస్తే ఇంటి కోసం మిగిలే స్థలం ఏదంటూ ప్రశ్నిస్తున్నారు. గతంలో ప్లాన్‌కి భిన్నంగా చేసిన నిర్మాణానికి బీపీఎస్‌లో ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకునేవారు. ట్రాఫిక్ రద్దీగా, రహదారులు పెంపు అవశ్యకత ఉన్న చోట్ల మాత్రమే ఉండాల్సిన నిబంధనలు సాధారణ ప్రాంతాల్లో వర్తింపజేయాలనుకోవడం శోచనీయమని పలువురు విమర్శిస్తున్నారు.

ఫీజుల మోతతో ఇతర రాష్ట్రాలకు...

ఇళ్ల నిర్మాణానికి ఉడా ఫీజుల మోత మోగిస్తుండటంతో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు సొంత ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణానికి ఆసక్తి చూపడం లేదని, లైసెన్స్ సర్వేయర్లు చెబుతున్నారు. అప్లికేషన్, సైట్ అప్రూవల్, బిల్డింగ్ లైసెన్స్ ఫీజు, ఇంకుడు గుంతలు, ట్రీ గార్డులు, పోస్టల్ చార్జీలు, డెవలప్‌మెంట్ చార్జీలు, నాలా చార్జీలంటూ లక్షల్లో ఫీజులు చెల్లించాల్సి రావడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో ఇళ్ల నిర్మాణానికి ముందుకు రాకుండా తాము పని చేస్తున్న రాష్ట్రాల్లోనే ఇళ్ల కోసం ఆసక్తి చూపుతున్నారు. గత ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఇసుక ధరలు ఐదు రెట్లు పెంచి భవన నిర్మాణ కార్మికులకు పని లేకుండా చేసిందని, ఈ ప్రభుత్వం ఇంటి ప్లాన్‌లు లేకుండా చేసి కార్మికులను ఇబ్బందులు పెడుతోందంటూ విమర్శిస్తున్నారు. ఈ విధానాన్ని వెంటనే చక్కదిద్దాలని కోరుతున్నారు.

నిర్మాణాలు లేవు : తాపీమేస్త్రి సుభాని



గత రెండు నెలలుగా భవన నిర్మాణాలు ఎక్కడ జరగడం లేదు. కారణమేంటో మొదట్లో తాపీ మేస్త్రీలు, కూలీలకు అర్థం కాలేదు. అన్ని వైపులా ఎక్కువ స్థలం వదిలితే ఇంటికి మిగిలేది సగమే. అందుకే ఎవరు ముందుకు రావడం లేదు. ఇంతకు ముందు మొదలుపెట్టిన ఇళ్ల పనులే జరుగుతున్నాయి.

రోజు పని ఉండటం లేదు : తాపీ వర్కర్ శ్రీనివాస్



ప్రతి రోజు పని దొరకడం లేదు. పట్టణంలో ఇళ్ల నిర్మాణం జరగకపోవడంతో వారానికి రెండు రోజులు మించి పని దొరకడం లేదు. కూలీల అడ్డా అయిన గాంధీ చౌక్‌కు వెళ్లి పనికి పిలిచే వరకు వేచి ఉండటం, పని దొరక్కపోతే ఉసురుమంటూ తిరిగి ఇంటికి పోతున్నాం.

రాఘవ మృతి టీడీపీకి తీరనిలోటు: ధూళిపాళ్ల



రాఘవ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్ తదితరులు

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 20 (ఆంధ్రజ్యోతి): తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు రావూరి రాఘవేంద్ర అకస్మిక మృతి పార్టీకి తీరనిలోటని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన రాఘవ కుటుంబసభ్యులను ఆదివారం ఎమ్మెల్యే పరామర్శించారు. రాఘవ గృహానికి వెళ్లిన ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మృతుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాఘవ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. రాఘవకు పలువురు టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు.

వివాహిత ఆత్మహత్య



రాజకుమారి మృతదేహం

కొల్లిపర, ఏప్రిల్ 20(ఆంధ్రజ్యోతి): ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొల్లిపర శివారు గుదిబండివారిపాలెంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గుదిబండివారిపాలెం గ్రామానికి చెందిన గుంటూరు రాజకుమారి(20) ఆదివారం మధ్యాహ్నం ఉరివేసుకుంది. గమనించిన కుటుంబసభ్యులు కొల్లిపర సామాజిక ఆరోగ్యకేంద్రానికి తీసుకువచ్చారు. అప్పటికే రాజకుమారి మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. రాజకుమారి స్వగ్రామం భట్టిప్రోలు మండలం పెదపాలెంగా తెలిపా రు. ఈమెకు 10 నెలల క్రితం గుదిబండివారిపాలెం వ్యక్తితో వివాహమైంది. అయితే రాజకుమారి మృతి చెందటానికి కారణం భర్త ఆమెను చంపి ఉరివేసి ఉండవచ్చని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సీఐ ఉమేష్ సంఘటన స్థలానికి చేరుకుని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.